సరళ అర్థ వ్యాఖ్య

రాజయోగ ప్రదీపము

రచయిత

శ్రీ రామచంద్ర

శ్రీ రాంచంద్రజీ మహరాజ్ సేవా (ట్రస్టు)
[illegible]
[illegible]

సహజ మార్గ దృష్ట్యా

రాజయోగ ప్రభావము

రచయిత

శ్రీ రాంచంద్ర

శ్రీ రాంచంద్రజీ మహరాజ్ సేవా ట్రస్టు
3/1289, కో ఆపరేటివ్ కాలని
కడప



పరమపూజ్య సద్గురు శ్రీ రాంచంద్రజీ మహరాజ్
ఫతేఘర్ (యు.పి)



గ్రంథకర్త

పరమపూజ్య మహాత్మా శ్రీ రాంచంద్రజీ మహరాజ్,

షాజ హాన్‌పూర్, (ఉత్తర ప్రదేష్),

ఇండియా.

ఫొటో: టి.వి.శ్రీనివాస రావు, అడ్వొకేటు, కడప

విషయసూచిక

విషయము		పుట
ఉపోద్ఘాతము		17
1. రాజయోగము	...	31
2. సహజమార్గము	...	36
3. ధ్యానము	...	45
4. హృదయస్థానము	...	51
5. మనఃస్థానము	...	68
6. కేంద్రస్థానము	...	71
7. ముగింపు	...	97

ఓం తత్ సత్

ప్రార్థన

ఓ, నాథా! నీవే మానవజీవనమునకు లక్ష్యము.
మా కోరికలు ఆత్మోన్నతికి ప్రతి బంధకములై యున్నవి.
నీవే మా ఏకైక స్వామివి - ఇష్టదైవమవు
నీ సహాయము లేనిదే నిన్ను పొందుట అసంభవము.

రాత్రి నిదురించుటకు మునుపు నమ్రభావముతో ప్రార్థనచేయవలెను. భక్తిభావముతో పై వాక్యములు ఒకటి రెండుసార్లు మనస్సులోనే ఉచ్చరించి దానియందుగల భావముపై ధ్యానము చేయుచు దానిలోనే మునిగి (లీనమై) నిదురించవలెను.

“సహజమార్గ”ములో ఇదియే సరియైన ప్రార్థనా విధానము.

శ్రీరామచంద్ర మిషన్, షాజహాన్‌పూర్ (యు.పి.)

అనువాదకుని విజ్ఞప్తి

ఆధ్యాత్మిక విద్యకు భారతదేశము పుట్టినిల్లు. అశాశ్వతమైన కేవల భౌతిక వైశిష్ట్యమును సరకు గొనక శాశ్వత కైవల్యానందమునకు మార్గమైన, ఆధ్యాత్మిక తత్త్వము నభ్యసించి యున్నతోన్నత స్థితులనందించు పద్ధతులనేకము లున్నను ప్రస్తుతకాలమాన దేశ పరిస్థితులనుబట్టి యవి నేటి మానవ సమాజ జీవితములో నవలంబింప వీలుగాకున్నవి. పైగా, దేశ దౌర్భాగ్య మేమియోగాని, నానాటికి మానవులు కేవలార్థిక పరాయణచిత్తులై, పారమార్థిక జిజ్ఞాసకు పరాఙ్ముఖులగుచుండిరి. దాని ఫలితముగ నైతిక పతనమెల్లెడల తాండవించుచున్నది. ఇట్టి సమయములో మానవుల సరియైన మార్గమునకు త్రిప్పి సులభమగు పద్ధతిలో నతి త్వరితగతిని ప్రాణాహుతి ద్వారమున పరిపూర్ణత పొందించు రాజయోగమును "సహజమార్గ" పద్ధతిలో షాజహాన్‌పూర్ వాస్తవ్యులగు శ్రీ రామచంద్రజీ ఉపదేశించుచున్నారు. వారిచే రాజయోగ ప్రభావము తెలియజేయు గ్రంథమొకటి రచింపబడినది. అది ఆంగ్లములో నుండుటచే నెక్కువమంది తెలుఁగువారల కందుబాటులో లేకున్నది. అందుచే నట్టిసౌకర్యము గూర్చుటకై డాక్టరు వి. పార్థసారథిగారి ప్రోత్సాహమున నేనీగ్రంథమును తెనుఁగు భాషలోని కనువదించితిని. అందు నాకు దుర్గ్రాహ్యములైన విషయములను అనుభవజ్ఞులగు డా॥ పార్థసారథిగారి ముఖతః తెలిసికొని వివరించితిని. నాయందలి ప్రేమచే నిట్టి సత్కార్యాచరణమునకు పురిగొల్పిన వారికి హృదయపూర్వక నమ

స్సులు. ఈ యనువాదమును దయతో పరిశీలించి సూచన లిచ్చి నా కృషికి తోడ్పడిన డా॥ కె. సి. వరదాచారిగారికి కృతజ్ఞతాభివందనములు.

ఎంతయైనను మూలమందలి గాంభీర్యము అనువాద మందు వచ్చుట కష్టము. అందులోను వేదాంత విషయములో మరింతకష్టము. కాన ఏ సందర్భములోగాని ఏ భావ ఛాయలోగాని ఏ మాత్రము సందేహము గల్గినను అట్టి పట్టుల మూలవిషయములే ప్రమాణములుగాని అనువాద విషయములు కావని విన్నవించుకొనుచున్నాను.

భగవత్స్వరూపులు, గురువర్యులునైన శ్రీ రామ చంద్రజీ పవిత్ర పాదారవిందంబుల వారొసంగిన విషయమునే అనువాద రూపంబున వినయవిధేయతలతో సమర్పించుకొను చున్నాను. వారి పవిత్ర దర్శనము మా హృదయ కమలం బుల వికసింపఁజేయుగాత యని ప్రార్థించుచున్నాను.

ఇది ఎక్కువమంది తెలుఁగువారి ఆధ్యాత్మిక పురోభి వృద్ధికి సహకారి కాగలదని మా విశ్వాసము. అందముగా దోషరహితముగా, తక్కువకాలములో దీని ముద్రణగావించిన శ్రీ ప్రింటర్సు వారికి మా కృతజ్ఞతలు.

ఇట్లు,

అనువాదకులు

కాపూరి పూర్ణచంద్రరావు, M. A , B O. L.
Andhra Loyola College,
Vijayawada.

ఒక్క మాట

ఈ గ్రంథము విశిష్టజ్ఞానస్థితిలో నున్నప్పుడు వ్రాయబడినది. ఇందులోని విషయములన్నియు అనుభవములమీద ప్రకృతి పరిశీలనమీద పూర్తిగా నాధారపడియున్నవి. అట్టి స్థితిగుండా పఠితలు వెళ్ళినచో వారును ఆ స్థితిని తెలిసికొనగలరు. ఈ పుస్తకములో ప్రపంచములో మార్పు తెచ్చుటకు కృషిచేయుచున్నాడని చెప్పబడుచున్నవ్యక్తి, సజీవుడై, ఉత్తర హిందూస్థానములో ఎక్కడో ఒకచోట నున్నాడు. చిత్తశుద్ధితో ధ్యానించినవారికి కన్పింపవచ్చును. దివ్యదృష్టిలో గ్రహించి మాట్లాడువారికి అతడు స్పష్టముగా తెలియబడును.

31 – 3 – 1947 వ తేదీన ఈ పుస్తకము పూర్తికాబడినది. కాని కాగితముల ప్రియమువలనను ప్రచురణలోగల కష్టముల వలనను మేమెంత ప్రయత్నించినను ఇంతకంటె ముందుగ ముద్రింపబడలేక పోయినది. అందుకై మేమూ మా పాఠకులకు మనస్ఫూర్తిగ క్షమాపణములను చెప్పుకొనవలసియున్నది. * ఈ పుస్తకములో నుపయోగింపబడిన సంస్కృత శబ్దములను వివరించుచు ఒక అనుబంధము చిట్టచివర చేర్చబడినది.

—ప్రకాశకులు

---

* ఆంగ్ల గ్రంథము చివర నీయబడిన అనుబంధములోని సంస్కృత శబ్దముల వివరణము తెలుగులో నంత ఆవశ్యకము కానందున తీసివేయబడినది.

ఉపోద్ఘాతము

హిందూదేశము ఆధ్యాత్మిక తత్త్వమునకు నిలయముగా నున్నది. తమ జీవితాంతము తత్త్వచింతనలో గడపి పరిపూర్ణతలో నున్నతస్థానమును బొంది భగవదైక్యమును బొందిన గుణోత్తములు మహర్షులు నిచ్చట నుండిరి. ప్రజల అజ్ఞానాంధకారమును పారద్రోలి విజ్ఞానజ్యోతిని వెల్గించిన మహాపురుషుల కోవకు చెందిన వారిలో కొందఱు బుద్ధభగవానుఁడు, చైతన్య మహాప్రభువు, స్వామి వివేకానంద, ఫతేఘర్ సమర్థగురు శ్రీ రామచంద్రజీ మహారాజుగారలు నయి యున్నారు. పరిపూర్ణత సాధించి యత్యున్నత స్థానమును బొందిన నిజమైన యోగి, భగవంతునితో దాదాపు నైక్యమైనవాఁడై, ప్రకృతిపై పూర్తి ఆధిపత్యమును గల్గియుండును. భగవదైక్యమునన దెప్పుడు ప్రపంచమున కొక క్లిష్టసమస్యయైనది. ఋషులు వారివారి పద్ధతులను వారివారి శక్తిసామర్థ్యములనుబట్టి ఈ సమస్యను అనేక విధములుగా పరిష్కరింప ప్రయత్నించిరి. తత్ఫలితముగా వివిధ మతము లేర్పడినవి. ఆధ్యాత్మికోన్నతి సాధించిన మహర్షుల చేతనే అవి అన్నియు నేర్పరుపబడినవి. ఆ ఋషులు వారి యనుభవములనుబట్టి ప్రజల శక్తిసామర్థ్యములనుబట్టి వారికి సల

హాలను శిక్షణను నిచ్చినారు. అజ్ఞానదశలో నున్న ప్రజలను విజ్ఞానవంతులుగాఁ జేయుటకు వారు యథాశక్తిగా ప్రయత్నించినారు. ప్రజలను సూటిగా సత్యమార్గమున ప్రవేశపెట్టినారు. కాని దురదృష్టవశాత్తు ప్రజలు నిజమైన తత్త్వమును గ్రహింపక బాహ్య విషయములలో మాత్రమే నిమగ్నులైరి. దీనికి ముఖ్యకారణము, పుణ్యపురుషులైన ఏ కొద్దిమందో తప్ప, సామాన్యముగా ప్రజలు తమ యభివృద్ధికి తమ యనుభవములపైఁ గాక యితరుల అనుభవములపై నాధారపడి యుండుటయే ! స్వయముగా నున్నతినిబొంది భగవదైక్యమును జెందుట కెన్నడు వారు వ్యక్తిగతముగా ప్రయత్నింపలేదు. ఈ మార్గములో నితరుల యనుభవములు నిజముగా మనకంత ప్రయోజనకారులు కావు. మనంతట మన మనుభవించి భగవదనుభూతి నొందనిచో, తదన్యథా మనము లాభముపొందగలమని యూహించి చెప్పుట సత్యముగాదు. ఈ విధముగా నా మహర్షుల బోధలలో నిమిడియున్న ముఖ్యోద్దేశ్యములు అశ్రద్ధచేయఁబడి క్రమముగా మఱచిపోఁబడినవి. తరువాత నందులోగల ప్రత్యక్షానుభవపద్ధతి పూర్తిగా విడిచిపెట్టబడినది. నిజమైన సారమును విడిచితిమి. పురోగతిలేని నాశంకరమగు, అంధకారకూపమునకు, క్షీణతకు త్రోవదీయు బాహ్యాచారములందు మాత్రమే చిక్కుకొని యున్నాము. స్వార్థభావములు ప్రాకనారంభించినవి. కాలక్రమేణా యీ యక్రమములన్నియు పెచ్చుపెరిగి సర్వత్రా పాపము చేయుటకు క్షీణించుటకు,

తగిన వాతావరణమును గల్పించుటలో ఫలించినవి. అజ్ఞానాంధకార మేఘములు సర్వాకాశమును దాదాపు ఆక్రమించినవి. మార్పు తప్పనిసరిగా రావలసియున్నది. ఇప్పుడు దీనిని బాగుచేయుటకో, నశింపజేయుటకో బలవత్తరమైన దివ్యహస్తము మాత్రమే కావలెను. ప్రపంచము ఆ మార్గమునకే వేగముగ పయనించు సూచనలు స్పష్టముగ గోచరించుచున్నవి.

మొదటినుండి ఉత్తములైన గురువులు ప్రజలకు ఆధ్యాత్మిక శిక్షణనిచ్చి వారిని కావలసినరీతిగ సరిదిద్దుటకు ప్రయత్నించుచునే ఉండిరి. వారి జీవితాంతము దానికే నిర్మలమనస్కులై కృషియొనర్చిరి. మనుష్యునిలో ప్రముఖత వహించిన ఊహాశక్తిని ఏదో యొక మార్గములో వారందఱు ఉపయోగించుకొనినట్లు స్పష్టమగుచున్నది. ఆ విధముగ రాజయోగముయొక్క మూలసూత్రము వారందఱి చేత నొకవిధముగ నవలంబింపబడినది. రాజయోగము నిజముగ నొక శాస్త్రముగాని మతముగాదు. భగవదైక్యము సంపాదించుటకై అవలంబింపదగిన మార్గములను రాజయోగమేర్పరచును. ఇందులో ముఖ్యాతిముఖ్యమైన సూత్రము ఊహాశక్తియే. సర్వశక్తివంతమైన పద్ధతియేగాక యిది సర్వసులభముకూడ నైయున్నది. భగవంతుడు సూక్ష్మముగనుక సూక్ష్మమార్గముతోనే అతడు తెలియబడును. అందుచే యథాతథముగ గ్రహించిన రాజయోగ శాస్త్రము కూడ

సూక్ష్మమే! ఈ పద్ధతిలో శిక్షణము గురువుచే "ప్రాణాహుతి" ద్వారా గరపబడును. ఆయా సమయములలో నున్న ఋషులు ఆయా కాలములకు తగినట్లు, ఆనాటి ప్రజల శక్తి సామర్థ్యములకు తగినట్లు ఈ పద్ధతిలో మార్పులు చేర్పులు చేసినారు. ప్రజలు దానిని తెలియజేయుటకై ఆ విషయమును గురించి విపులవ్యాఖ్యానములు వ్రాసిరి. కాని దురదృష్టవశాత్తు ఆ వ్యాఖ్యానములు, విషయమును మరింత దురవగాహ మొనర్చినవి. పండితులచేత గొప్ప తత్త్వజ్ఞులచేత వ్రాయబడిన వ్యాఖ్యానములు, వివరణములు ఉద్దిష్ట సత్యఫలితముల నీజాలవు. అది మాటలచే వివరింపబడలేనంత గహ్యవిషయము. ఆధ్యాత్మిక మార్గములో పయనించు మనుష్యుడు అనుభవించు వివిధస్థితులనుగాని, మానసిక పరిస్థితులనుగాని మాటలు తెలియజేయలేవు. అది అనుభవించి పొందవలసినదిమాత్రమే! ముందునకు సాగినకొలది అనుభవమును తెలియజేయుటకు వాక్కు పూర్తిగ నసమర్థమగును. పాండిత్యమువలన విజ్ఞానము సంపాదింపవచ్చును. మరియు యోగశాస్త్రములలో గొప్ప ఆచార్యుడును గావచ్చును దాని యొక్క సిద్ధాంతములను వివరింపగల్గి వాదములలో గెలువవచ్చును. కాని వానివలన ప్రయోజనమేమి? అది యనుభవపూర్వకమైన పద్ధతి. ఆ సిద్ధాంతములలో చర్చింపబడిన పరిస్థితులగుండా పోయి ప్రత్యక్ష స్వానుభవమువలన తెలిసికొన్నపుడే దానిని పొందగలము. అందుచే సామాన్య ప్రజానీకము దానిని వారి శక్తికి మించినదానిగను, ఈ ప్రాపంచిక జీవిత

ములో స్వానుభవపూర్వకముగా తెలిసికొనుట పూర్తిగా కష్ట మనియు తలంచిరి. అది వారికి ఒక గుప్తనిధిగా మిగిలి యున్నది. ప్రాపంచిక జీవితము గడపు ప్రజానీకములకు అభ్యాసము చేయ వీలులేనట్టిదిగా తలపబడు ఈ శాస్త్రమువలన, తమ పూర్తిజీవితము దీని కంకితముచేసి నిజమైన లాభ మును పొందినవారు నిజానికి చాల కొద్దిమంది మాత్రమే కలరు. దుఃఖభూయిష్టమైన యీ సంసార చక్రము క్రిందబడి మ్రగ్గుచు దైనందిన జీవనముకొఱకై అతి ప్రయాసపడుచు దినమెల్ల తమకుగల పనులతో సతమత మగుచు ప్రజలు బొత్తిగ తీరికలేక యుందురు. వారి జీవితములలోని ప్రతి క్షణ మును, భగవంతుని గురించిగాని, ఆత్మనుగురించిగాని ఆలో చించుటకు వీలుగాక ప్రాపంచిక విషయములచే ఆక్రమింప బడియుండును. అజ్ఞానాంధకారములో నిజమైన మార్గము నకు దూరముగా క్రుమ్మరుచుందురు. అందుచే వారి జీవిత సమస్య అపరిష్కృతముగానే ఉండును. వారిస్థితి దుఃఖభూ యిష్టముగ నుండును. వారికి పైకివచ్చు నాశ యుండదు. రాగల యవకాశము నుండదు. ఏదో యొక పవిత్రగ్రంథము నుండి కొన్ని పంక్తులను పారాయణము చేయుట, పవిత్ర గంగానది జలములలో ఎప్పుడో ఒకప్పుడు మునుగుట, లేక నెలలో కొన్నితిథులం దుపవాసము చేయుచు నుండుటయే సమస్తముగా తలపబడి గృహస్థాశ్రమములోని మానవునకు చాలునని యెంచబడుచున్నది. ఇది యెక్కువమంది విశ్వా సము. అంతియకాని వారి మనస్సులందు ఆధ్యాత్మికతా

భావముగాని, ముక్తిపొందుట యన్నదిగాని, భగవదైక్య భావముగాని మొదలనుగూడ మొదలదు. ఈ విధముగ నిజమైన మార్గమునకు వ్యతిరేకముగా పోవుట కేవలము అజ్ఞానము, సద్గురువు లేకపోవుటవలననేగాక, అంతర్గతముగా మన హృదయమునందు పాతుకొనిపోయి, సత్యమార్గములో పయనించు మన కాటంకములుగా నిలిచిన అభ్యంతర పరిస్థితుల వలనకూడ నైయున్నది. సామాన్యముగా జీవిత చతుర్థ భాగమైన వృద్ధాప్యము, భగవచ్చింతనకు తగినదనియుకూడ తలంపబడుచున్నది. ప్రాపంచక బాధ్యతలన్నియు పూర్తిగ నప్పటికి నిర్వహింపబడుననియు తమ్ము బాధించు పరిస్థితులేమియు నప్పు డుండవనియు తలంచెదరు. కాని ఎక్కువ సందర్భములలో బాధలు బాధ్యతలు లేనికాలము ఎప్పుడు నుండదని ప్రత్యక్షానుభవముద్వారా ఋజువు చేయబడినది. పైగా వృద్ధాప్యమువరకు నిలిచి యుండగలమను "హామీ" యును లేదు. ఇంతేగాక మనము వృద్ధాప్యదశను చేరుకొన్నను, ఆ సమయమునకు మన శక్తిసామర్థ్యము లన్నియు నుడిగియేపోవును.

భగవంతుని తెలిసికొనుటకు సహజమార్గమయిన యీ "సహజమార్గ" పద్ధతిని దయతో రూపొందించిన తమగురువుగారి పేరుపై "శ్రీ రామచంద్ర మిషన్" అను వ్యవస్థను స్థాపించిన షాజహాన్‌పూర్ శ్రీ రామచంద్రగారికి మనము చాల ఋణపడియున్నాము. ప్రాపంచక విషయములతో

దైనందిన చర్యలో తీరికలేని మనుష్యులు అభ్యాసము చేయుటకు వీలుగా, కాలానుగుణముగా కొన్ని తగిన మార్పులు కూర్పులు చేయబడిన మన పూర్వ రాజయోగపద్ధతియే యిది. విశిష్ట జ్ఞానసమాధి [Super consciousness] లో నత్యున్నత దశలో నున్నప్పుడిది వారికి తోచినది. అందుచే మిక్కిలి శక్తివంతమై సమగ్రమైనది. విసుగుగొల్పు సుమార కాలమున జన్మజన్మాంతరములలోగాని మోక్షము పొందుట సంభవముగాదని ఇతఃపూర్వము ప్రజలు సామాన్యముగా విశ్వసించుచుండిరి. విశ్వాసమేగాక మొత్తముమీద నంగీకరింపబడిన సత్యముకూడ నదియే! గొప్పగొప్ప ఋషులు యోగులు అనేక గతజన్మలలో నిర్విరామకృషి సల్పినమీదటనే పరిపూర్ణత సంపాదించిరని చెప్పబడినది. ఆ జన్మలైనను నిప్పటి జన్మలకంటె ఎంతో ఎక్కువ కాలపరిమితి కలవి. ప్రపంచ సామాన్యజనుల కిది చాల నిరుత్సాహకరమైన విషయము. బలహీనుడైన రోగి పర్వత పాదమున నిలబడి, ఎత్తైన శిఖర మెక్కవలసినచో, అది తన శక్తి సామర్థ్యముల కసాధ్యమని యెంచి ఆ యభిప్రాయమునే విరమించుకొనును. అతని పట్టుదల నశించి, ప్రయత్నించు కోరికయు మొగ్గలోనే త్రుంపివేయబడును. కాని బండియో, మోటారో, రైలో వంటి బాహ్యసహాయము సాధ్యమై, సన్నిహితమైనచో నతని కుత్సాహ మతిశయించుటమాత్రమేగాక మొదటిలో సుదూరమై దుర్గమమై కన్పించిన ఆ స్థానముకూడ పొంద వీలగును.

ఆధ్యాత్మిక మార్గములో మన ఆదర్శమును సుగమము చేయునట్టి ఆ బాహ్యసహాయమేమి? అది సమర్థుడైన గురువుయొక్క ఆత్మశక్తియే! అట్టి గురువు పరిపూర్ణత్వమును సాధించి భగవంతునిలో నైక్యమై అతనియందే నిమగ్నమైన వాడై యుండవలెను. చెప్పవలెనన్న అట్టివాడు తన ఆధ్యాత్మిక బలసంపత్తిచే మానవులలో దుఃఖభూయిష్ఠుడై దుర్బలమనస్కుడైన వానినైనను సరే ఉద్ధరించి క్షణకాలములో పరిపూర్ణ ముక్తిమార్గమున నుంచగలడు. సహజమార్గములో నిది మనకు లభ్యమగును. ఈ పద్ధతిగుండా పూర్తిగ పతితమైనవారుగూడ (భౌతికముగ, నైతికముగ, ఆధ్యాత్మికముగ) దుర్మలినములైన వారి సంస్కారములను, చూపు మాత్రముచేతనే త్రోసివేసి, పరిపూర్ణ మార్గమున ఆశ్చర్యకరమైన వేగముతో ముందునకు సాగగలరు. కాని మీరెన్నుకొన్న గురువు నిజముగ నందుకు తగిన సర్వసమర్థుడైనదీ లేనిదీ చూచుకొనవలయును. తక్కువ గురువును మీరెన్నుకొన్నచో మీ ఆదర్శమే పూర్తికాక మిగిలియుండును. మనుష్యుడు తీవ్రముగ చూడదగిన ముఖ్యాతి ముఖ్యమైన విషయమిది. అసమర్థగురువు నంగీకరించుటకంటె జీవితాంతము గురువు లేకుండుట మంచిది.

ఇప్పుడే సహజమార్గ పద్ధతిలో గురువు "ప్రాణాహుతి" ద్వారా తన ఆధ్యాత్మికశక్తి చేత, వివిధాధ్యాత్మిక స్థానములను కప్పియున్న వలవంటి బహుసంస్కారములను అభ్యంతరములను

చీల్చి, తొలగించి, భగవంతుని తెలిసికొను సరియైన మార్గమున మనుష్యు నుంచగలడు. అతడు అభ్యాసికి కావలసిన ఆధ్యాత్మికోన్నతికి స్థైర్యమునకు తగినశక్తిని అతనిలో జొప్పింపజేయును. ఆ విధముగా నతని మార్గము మృదూకరింపబడగా నతని పురోభివృద్ధి అంచెలంచెలుగా వేగముగా సాగిపోవును. అతని గురుపరిశీలనదృష్టి, ముక్తికై పురోగమించు నతని మార్గములో నడ్డువచ్చు ననిష్టపరిస్థితులను తొలగించుచు, నిరంతర మతనిపై ప్రసరించుచుండును. అతని సహాయమున అభ్యాసి సాధ్యమైనంత తక్కువశ్రమతో ఆధ్యాత్మిక వివిధ రంగములను సులువుగా దాటగలడు. అతని ఆదర్శమును ఆ విధముగ ఒక్క జీవితములోనే పొందగల్గి, తరువాత ముక్తి నందగలడు. తాతముత్తాతలు పోగుచేసియుంచిన అసంఖ్యాక నిధినిక్షేపములకు ఒక్క క్షణములో యజమానియైన వానివలె నతనిస్థితి యుండును. అప్పు డతడు చేయవలసినది సంపాదనముకాక తనకు లభ్యమైనదానిని నిల్పికొనుటయే! ఇతరుడు బహుధనార్థియై యితర మార్గముల ననుసరించి తన సంపాదన మార్గముల పెంపుజేసికొని, ఖర్చులను తగ్గించుకొని, ప్రతిసంవత్సరము క్రమక్రమముగ సాధ్యమైనంత ధనము నిల్వ చేసికొనును. అతని భాగ్యము పెరిగి కాలక్రమేణా వేలకొలది ధనము నిల్వయుండును. ఆఖరికి లెక్కచూచుకొనగా, తన జీవితాంతము కష్టించి కూడబెట్టిన ధనము తానుకోరిన దానికి తక్కువగనే ఉండును. తన ఆదర్శము నెరవేరుటకు

మరొకజన్మయో లేక ఎన్నో జన్మలలో ఎత్తవలసి యుండును. ఆ విధముగాగాక మన గురువునుండి ప్రాణాహుతిద్వారా, తాతముత్తాతలుకూడబెట్టిన నిధినిక్షేపములకువలె ఆధ్యాత్మిక సంపదకు అధికారుల మగుదుము. మనము చేయవలసినదెల్ల దాని ననుభవించి జీర్ణము చేసుకొనుటయే ! ఈ పద్ధతిలో గమనార్హమైన విషయములలోనిది యొకటి. మరొకవిధముగా చెప్పవలెనన్న ప్రాచీనశిక్షణమార్గమున, తనకాటంకములుగా నిల్చిన కోరికలు, స్వభావములు, అణచుటకై కష్టభూయిష్టమైన ప్రయత్నములకు ముఖ్యముగా తనపైనే తా నాధార పడియుండగా, ప్రస్తుతసహజమార్గపద్ధతిని అభ్యాసికి తెలియకుండగనే, గుర్వాధ్యాత్మికశక్తిచేతనే మనుష్యుడు సులువుగా చక్కదిద్దబడును. దానివలన మనకెంతయో పరిశ్రమతగ్గి చెప్పకోతగినంత, కాలమును కలిసివచ్చును. ఈ రెండును నేటి జీవిత ముఖ్యసమస్యలు. సమర్థుడైన గురుసహాయము వలన అభ్యాసి, ఆధ్యాత్మిక వివిధరంగములను సాధ్యమైనంత తక్కువకాలములో దాటగలడు. అభ్యాసి చేయవలసినదెల్ల విశ్వాసభక్తిప్రేమలతో నట్టి గురువును జేరుకొనుటయే! మిగిలినదెల్ల గురువుపైనే ఆధారపడియుండును. ఒకవిధముగ అభ్యాసి ఆధ్యాత్మిక పురోగతికి, పరిపూర్ణతకు, ఆ గురువే బాధ్యతవహించును.

యోగాభ్యాసమనునది గృహస్థాశ్రమములో, సాధ్యముకానిదనియు అభ్యాసము చేయవీలుగానిదనియు,

ప్రపంచముతో, సర్వభౌతిక సంబంధములను తెంపుకొని, ఏ దుర్గమారణ్యములోనో ఏకాంతజీవనము గడపుచు, తద్విషయముననే కాలమంతయు వినియోగించిననేతప్ప, నిజమైన యోగి కాజాలడనియు సామాన్యముగా ననుకొందురు. ఆధ్యాత్మిక పరిపూర్ణతకు, మోక్షమునకు సన్న్యాసమనునది జీవితములో లేక కనీసము కొంతభాగమో, పూర్తిగానో తరువాత నవసరమై తప్పనిసరియగునని భావించబడినది. సన్న్యాసి ఏకాంత జీవనము గడపును. ప్రపంచముతో నెట్టి భౌతికసంబంధమును నుండదు. ఆధ్యాత్మికోన్నతికే తనకాలమును శక్తిని వినియోగించును. ఒకానొక నిర్ణీతజీవనవిధానము నవలంబించి, ప్రత్యేకవర్ణముగల దుస్తులను ధరించి మిగిలిన ప్రజలకంటె భిన్నుడుగా గుర్తింపబడును. ఇట్టి భావములు మన హృదయములలో పాతుకొనియున్నవి. అందుచే మనము కాషాయవస్త్రములను ధరించిన వానినేతప్ప మిగిలినవారిని యోగులుగా ఋషులుగా తలంచు స్వభావములో లేము. ఇంతేకాక సన్న్యాసిదుస్తులలోనున్న ప్రతివానిని సామాన్యముగా మనము యోగిగా పరిగణించుచున్నాము. ఆతని ఆధ్యాత్మికస్థితి యెట్లున్నదో తెలిసికొనుటకు మన మావంతయైనను సరకుగొనుటలేదు. సన్న్యాసమనునది మనస్సునకు సంబంధించిన విషయముగాని శారీరక బాహ్యవిషయముగాదు. అది కృత్రిమమైన బాహ్యపరిస్థితులను మార్చుకొనిన మాత్రమున సిద్ధించునదియుకాదు. జీవితబంధములను ప్రాపంచిక విషయములను మానసికముగా పరిత్యజించుటయే సన్న్యాసి

జీవనమునకు నిజమైన యర్థము, ప్రాపంచిక భౌతికవిషయము లను మనస్సున కంటించుకొనకుండ నుండుటయే నిజమైన త్యాగమనబడును. అట్టివాడు గృహస్థాశ్రమము స్వీకరించి ప్రాపంచిక జీవనమును గడపినను, సన్యాసాశ్రమమును స్వీకరించి అడవిలో ఏకాంతజీవనము గడపినను ఒకటే! ఈ మానసిక నిస్సంగత్వము వివిధాధ్యాత్మిక రంగములను బొంది పురోగమించునపుడు మనకు వచ్చును. ప్రాపంచిక వాంఛలు, అభిప్రాయములు క్రమక్రమముగా మన మనస్సునుండి మాయమగును. వాని ముద్రయు మన మనస్సుపై నుండదు. అపుడు మనము ప్రపంచములో నివసించుచు ప్రాపంచిక విధులను నెరవేర్చుచున్నను వైరాగ్యపద నిజస్థితిని పొందుదుము. ఇది సన్యాసముయొక్క నిజస్వరూపము. దీనిని సాధించుటయెట్లు? ఈ స్థితి మిక్కిలి సులభమైన మార్గములో ఇప్పటి సహజమార్గపద్ధతిలోగల గురుమూలకముగా మనకు సాధ్యమగును.

యోగాభ్యాసమునకు భౌతికదార్ఢ్యము నిస్సందేహముగా నవసరమైనదే! ఈ కారణముచేతనే శారీరక బలమును మంచి ఆరోగ్యమును కావలెనని నొక్కి వక్కాణింపబడినది. హఠయోగము దీనికి ప్రాధాన్యమిచ్చి శరీరము నభివృద్ధిపరచుకొనుటకు, భౌతిక మానసికాభ్యాసము లనేకములు చెప్పి, ఆ తరువాత శరీరములోగల చక్రములను పరిశుభ్రము చేసికొనుట అభివృద్ధిని పొందించుటలను గురించి చెప్పెను.

అందుచే రాజయోగాభ్యాసము విజయవంతముగా నెరవేర వలెనన్న హఠయోగముయొక్క ప్రాథమికాభ్యాసము ముఖ్యమని తలంచెదరు. కాని సహజమార్గపద్ధతిలో గురుశక్తియే ఆధ్యాత్మికమార్గమున తుదివరకు మనల నడిపించి గమ్యస్థానము చేరగలశక్తిని మనకిచ్చుచున్నది. శారీరకదార్ఢ్యము నిస్సందేహముగా ఎక్కువ ఉపయోగమే. ఐనను అదిలేనంత మాత్రముచేత దుర్బలులు, రోగులు, మోక్షము పొందుట కనర్హులని చెప్పుటకు వీలులేదు. సర్వశారీరకారోగ్యపరిస్థితులందు, తమ సర్వస్వమును గురువున కర్పించి శరణాగతి వేడిరేని తప్పక వారికిని మోక్షము పొందునవకాశముగలదు. అట్టి పరిస్థితిలో వారిపురోభివృద్ధి నిశ్చయముగా సాగును. ఆ సందర్భములో సహజముగా వారు గురుహృదయమును తాకుచుండుటచే వారి పురోభివృద్ధియును అక్షీణముగా సాగును. అనారోగ్యముతోనున్నను, బలహీనముగానున్నను, వారి ఆదర్శమును బొంది తుదకు మోక్షమును సాధింపగలరు.

మద్రాసు 2-7-1948	సి. యం. టి. ముదలియార్

రాజయోగము

ఆత్మస్వరూపుడైన భగవంతుని తెలిసికొనుటకు సాధనముగ మహర్షులచే ననుసరింపబడిన రాజయోగము ఒక ప్రాచీనశాస్త్రమైయున్నది. రామాయణమునకు చాలకాలము పూర్వమే హిందూదేశములో నది వ్యాపించియున్నది. సూర్యవంశజుడైన దశరథునకు, 72 తరములుముందు జీవించిన ఒకానొకమహర్షిచే నది ప్రవేశపెట్టబడినది. అతడు జీవిత సమస్యలు సులభముగ పరిష్కరింపబడుటకై, స్వాతంత్ర్యము పొందగల సరియైనపద్ధతి నొకదానిని కనిపెట్టుటకై చాల కాలము తీవ్రముగ నాలోచించెను. అత డా సమయములో 'కేంద్రప్రదేశము' (Central Region) లో (ఈ పుస్తకము లో వర్ణింపబడినది) నీదులాడుచు ఎక్కువగా "కేంద్రము" (Centre) నకే సంబంధించియుండెను. అతనిస్థితి, ప్రకృత్యాదేశానుసారము మార్పు తెచ్చుటకై కృషిచేయుచున్న ప్రస్తుతవ్యక్తిని బోలియుండెను. ఈ విషయమై తీవ్రముగ చాలకాల మాలోచించి యొకపద్ధతిని కనిపెట్టెను. అది యభివృద్ధిపొంది తుదకు రాజయోగముగ పరిణతి నందినది. కేంద్రముతో నతనికి సన్నిహితసంబంధమేర్పడగనే ప్రపంచ నిజస్వరూపమును దానికి మూలమైన శక్తి ఉనికిని నతడు

కన్గొనెను. కేంద్రాథః ప్రదేశమునుండి కల్గిన ఒకానొక శక్తి యొక్క కదలికయే ప్రస్తుత ప్రపంచావిర్భావమునకు కారణమని యతడు కన్గొనెను. ఆ చైతన్యవంతమైన ఆలోచనయే (సంకల్పమే) "ఉపాదాన కారణ"మనియు "క్షోభ"మనియు పిలువబడును. చిట్టచివరికి నదియొక్క శక్తిఫలితమనియు, ఆ శక్తి మానవుని ఊహాశక్తికి తుల్యమై, దానితో నేకీభవించుననియు నతడొక నిర్ణయమునకు వచ్చెను. (మానవుని మనస్సునకు మూలకారణమైనదానికి సంబంధించిన సిద్ధాంతమిచ్చట సకారణముగ వివరింపబడినది. నిశ్చలమైన భగవంతునిలో మొట్టమొదటగా గల్గిన సంకల్ప (చైతన్య) బలమే యీ ప్రపంచావిర్భావ కారణమునకు దోవతీసినది. ఆ చైతన్యము అంతర్గతమైనశక్తిని విజృంభింపజేసి సృష్టి కార్యక్రమమును ప్రారంభించినది. చైతన్యవంతమైన ఆ మూలశక్తియే ప్రతి మనుష్యునిలోని ముఖ్యచైతన్యశక్తిగా మార్పునొందినది. మనుష్యునిలో నది మనస్సని పిలువబడుచున్నది. దానికి మూలమై ఆ నిశ్చలశక్తియే యున్నది. ఈ విధముగ మానవునిమనస్సు ఆదిచైతన్యశక్తిలో భాగమై దానితో తుల్యరూపము గలదియై యున్నది. అందుచే రెండింటి క్రియాస్వరూపములును చాల దగ్గరసంబంధ సామ్యములను గల్గియున్నవి. సహజముగ ఆలోచనయే అట్టి ఫలితముల నుత్పత్తి చేయుననియు, దాని శక్తి యనంతమనియు, అత డూహించెను. మనకు నియతమైన ఊహాశక్తి నుపయోగించి యతడు శిక్షణ ప్రారంభించెను. యోగములకు రాజైన

రాజయోగముయొక్క మూలాధారమదియే ! మనలోగల రాజలక్షణము ఆలోచనయే ! అదియే అభివృద్ధిపొంది మన గమ్యస్థానమునకు నడపును. ఆయా కాలములందలి ఋషులు వారివారి స్వానుభవములు పెరిగినకొలది దాని నభివృద్ధి పరచుచువచ్చిరి. చెప్పవలెనన్న ఆలోచనయే చివరకు సత్యస్వరూపముదాల్చి అసలురూపమున ప్రత్యక్షమగును. ఉన్నతస్థితికి జెందిన దివ్యదృష్టిగలవారు దీనినంతను సరి చూచుకొనవచ్చును. ఈ శాస్త్రమునే అనేకపద్ధతులలో బోధింపవచ్చును. కాని మూలసూత్రమన్నిట సమానమే ! ఈ శక్తితో భగవంతునితో సన్నిహితసంబంధ మేర్పరచు కొందుము. అప్పుడప్పుడు కాలానుగుణముగ గొప్ప గొప్ప ఋషులచేత అభివృద్ధి చేయబడినది. యోగతత్త్వమును విపులముగ చర్చించుచు వ్యాఖ్యానములు వ్రాయబడినవి. వానిసారాంశము మనుష్యుడు తన దృక్పథమును నభివృద్ధి పరచుకొనుటయై యున్నది. ఎవడు తన సూక్ష్మత్వము నభి వృద్ధి పరచుకొనునో వానికి విషయములన్నియు నగ్నముగ గోచరించును. వాని మాయాస్వరూపమును వాని కవగత మగును. సామాన్యముగ తత్త్వవేత్తలు ఆధ్యాత్మికత యొక్క ఆంతర్యమును సకారణముగ చర్చించి తెలియ ప్రయత్నించిరికాని అనుభవపూర్వకమైన దృష్టితోగాదు. ప్రపంచార్థములో చర్చలు దోషయుతములు కావచ్చును.

మనల నపమార్గము పట్టింపవచ్చును. కాని తత్త్వవిషయము అనవసర సాధనమైన చర్చలేకుండ ఆంతరదృష్టితో సూటిగ చూడబడినయెడల దాని సహజస్వరూపము మన కవగతమగును. ప్రపంచ విషయము లాయా పరిస్థితుల యందు వర్ణింపలేనంత మార్పును బొందియున్నవి. కొంత మంది సృష్టికాలమును నిర్ణయించుటకు ప్రయత్నించినను అనాదియైన ప్రపంచ జన్మముయొక్క సరియైన తేది గుర్తింప బడనేలేదు. ఆ వృత్తులనేకములుగా జరుగుచు పెరుగుచునే యున్నవి. సర్వవస్త్వతీతమైనస్థితినుండి మనము ఎల్లప్పుడును విషయములను కనిపెట్టుటకు ప్రయత్నించవలెను. విషయ పరిజ్ఞానము సరిగా తెలియవలెనన్న తత్త్వవేత్తలకు కావలసిన ముఖ్యవిషయమిది. పాశ్చాత్య తత్త్వవేత్తలవలెనే మన తత్త్వవేత్తలును సామాన్యముగ స్వానుభవము లేకుండగనే విషయములను నిర్ణయించుటకు ప్రయత్నించిరి. ఒకానొక తత్త్వవేత్త తాను తత్త్వవేత్త అయినంతమాత్రముచేత, చెడిపోవడనిగాని, కించపరచకూడదనిగాని, చెప్పుట సరికా దని నా యభిప్రాయము. కాని స్వానుభవపూర్వకమైన జీవి తము గడపుచు విషయములను పరిశీలించినట్లయిన చెడిపోవు టకు కించపఱుపబడుటకును అవకాశముండదు. హిందూదేశ ములోని ఋషులు సామాన్యముగ తత్త్వముచే కోరబడినంత స్థితికి వారభివృద్ధి పొందకపోయినను, మొదట అనుభవ పూర్వకమైన జీవితములో ప్రవేశించియే తత్త్వపరిశీలనకు

* పూనుకొనిరి. వారు పురోగమించినస్థితినుండి యథాశక్తిగా తత్త్వవిషయ రహస్యములను బహిర్గతమొనర్చుటకు ప్రయత్నించిరి. దానిఫలితముగా విభిన్నములైన పద్ధతులలో ఆరు రకముల తత్త్వమార్గము లేర్పడినవి. మన అభ్యాసము పూర్తియైనతరువాత మాత్రమే మనము విషయములను వివరించుటకు ప్రయత్నింపవలయును. కొద్దిలో చెప్పవలెనన్న మన "గ్రంథులు" **(Knots)** వానియంతట నవే విచ్చుకొన ప్రారంభించినపుడు మనము విషయములను గ్రహించుటకు ప్రయత్నించవలెను. అదియే నేను తరువాత చెప్పబోవు కేంద్రస్థానముయొక్క దృష్టియైయున్నది. ఆ స్థానమునుండి మన నిర్ణయమునకువచ్చు ప్రతి విషయమును కించిద్దోషము కూడ లేకయుండును.

---

* (తత్వమనునది చర్చలపైగాక అంతర్దృష్టిపై నాధారపడిన విషయము. పాశ్చాత్య తత్త్వవేత్తలు చెప్పినట్లు సందేహములతో గాక అది ఆశ్చర్యములతో కూడియున్నది. అందుచే విషయముల సత్యస్వరూపము తెలిసికొనుటకు తత్త్వమార్గములో అనుభవ పూర్వకమైన జీవితము గడపుట యెంతేని యవసరము.

సహజ మార్గము

నేడు నేను రాజయోగపద్ధతియొక్క అత్యాశ్చర్యకరమైన ప్రభావమును సహజమార్గముదృష్ట్యా వివరించుచున్నాను. చాల కొద్దిమందిమాత్రమే యీ పద్ధతియొక్క ప్రభావము నెఱుంగుదురు. మానవాతీతమైన ఏకైక శక్తినొకదానినే మన మూహించెదము. మనము దానిని గురువని కాని ధ్యేయమనికాని పిలిచెదము. (గురువునే ధ్యానవస్తువుగా స్వీకరించుపద్ధతి నిస్సందేహముగా శక్తివంతమైనదే కాని, ఆ గురువు నిజముగా నున్నతశ్రేణికి చెందినవాడై, అనంతమైనశక్తిలో లీనమై, పుంభావ ప్రకృతిస్వరూపుడై యున్నపుడు మాత్రమే శక్తివంతమగును. అన్యథాయైనచో అభ్యాసికి వ్యతిరేక ఫలితములుకల్గి వాని యంతిమోద్దేశ్యమున కభ్యంతరము కలుగును.) మానవాతీతస్థితిలోగల ఒకానొకవ్యక్తినిమాత్రమే మనము ధ్యానించెదము. వెంటనే మిగిలిన విషయములప్రధానములై ఆ యాకృతికే మనము సంబంధించియుందుము. ఆ ఏకైక వస్తువునకే మనము ప్రాధాన్యము నిచ్చెదము. ఒక కాలువలోనికి పంపుగొట్టము ద్వారా మనము నీటినివదలినచో నది గొట్టమునకు మొదట

గల యంత్రసహాయమును పొందుచు దాని స్వశక్తివలనను కొంతదూరము పోవును. అట్లే అనంతశక్తిస్వరూపుడను కాలువలోనికి ప్రారంభమున మన మనశ్శక్తియను యంత్రము నుంచి, ఆలోచనయను గొట్టముద్వారా పయనించెదము. ఆ మనశ్శక్తి వ్యక్తిగతమైన మనస్సునుండివచ్చి మన మార్గమును శుభ్రపఱచును (సుగమము చేయును) వ్యక్తిగత మనస్సును సరియైన స్థానమునుండి ఒకానొక వస్తువును బయటికి పంపుచున్నామని తలంచెదము. శక్తివేగము దినదినమునకు పెరుగును. మన వ్యక్తిగత మనస్సుగూడ పైకి వెళ్ళుచున్నామన్న భావముగల్గి, బలవంతమై చెడుశిక్షణ ప్రభావమును వీడనారంభించును. అది రెండువిధములగు పనుల నెరవేర్చును. వ్యక్తిగతమనస్సును శుభ్రపరచుచునే మానవ జీవిత గమ్యస్థానమును అందుబాటులోనికి తెచ్చును.

ఈ స్థితికి చేరగనే శాశ్వతోన్నత ప్రశాంతసముద్రములోనికి దూకుట గమనించగలము. ఆ సముద్రపు కెరటముల మధ్య, శాశ్వతముగ నివసించునంతటి దృఢాభిప్రాయము కల్గగనే, యితరాధోగతి విషయములన్నియు మటుమాయమగుచున్నట్లనిపించును. ముందేర్పరచుకొన్న ఆలోచనము తప్ప యితరాలోచనలురావు. తత్ఫలితముగా నీవాదరించు నితర ప్రపంచ విషయములన్నియు, పర్వతశిఖరమున నున్నవానికి లోయలోని వస్తువులవలె నల్పములై గోచరించును. ఆ యల్పవిషయములను నీ వెప్పుడాదరించవో అప్పుడే వాని

యందాసక్తియు నుండదు. పోను పోను గమ్యస్థానము కంటికి స్పష్టమై, గోచరించి నీవు సరిగా సూటిగా తలంచిన విషయముతప్ప యితరమేదియు నుండదు. ప్రపంచవిషయ సంగత్వమునుండి విముక్తుడ వగుదువు. అనగా నీవు ప్రపంచములో తిరుగుచున్నను ప్రపంచవిషయముల నాదరించవని నా యభిప్రాయము. అట్టి స్వభావము కలిగియున్నంతకాలము యీస్థితియే కొంతకాలము కొనసాగును. గాఢనిద్రలోనున్న మనుష్యుడు కండూతి భావము(దురదపెట్టుట) నెట్లు సంతృప్తి పరచి ప్రవర్తించునో అట్లే కాలముగడచినకొలది నీవును స్వతంత్రుడవై ప్రపంచకార్యములపట్ల తెలియకయే సంతృప్తికరముగా ప్రవర్తింతువు. పాటకచేరీ జరుగుచున్న ప్రాంతము నుండి చాలదూరమున నున్నవానికి దానిశబ్దము విన్పించదు. దగ్గరలోనున్న మరియొకనికి పరధ్యానములో నున్నచో విన్పించి విన్పించనట్లుండును. అతడు సంగీతముపట్ల గాక తన పవిత్ర ఆలోచనలోనే నిమగ్నుడగును. ఇట్టి మానసికస్థితి అతడెట్లు చేకూర్చుకొనును ? దీనికి సమాధానము మీద చెప్పినట్లుగ తాను ముఖ్యమని భావించిన విషయమందు నిమగ్నుడగుటయే ! అప్పుడు సహజముగా నప్రధానవిషయముల ప్రభావ మతనిపై నుండదు. ఇది వైరాగ్యస్థితి. (ఈ నాడు వైరాగ్యమనగా ప్రపంచసంబంధములేక, సన్యాసి వేషములో సాంసారిక జీవితవిధులన్నిటిని విడచుటయని మాత్రమే సామాన్యముగా భావించబడుచున్నది. ఈ విధముగ బలవంతమైన భౌతిక నిస్సంగత్వముగాని, జీవితావసర

విషయములపట్ల నిర్లక్ష్య ద్వేషములను పెంపొందించుకొనుట గాని, యిట్టి మరి యేయితరమైనదిగాని వైరాగ్య మనిపించు కొనదు. మన నిత్యజీవితములో మితిమీరి, ప్రపంచవిషయ ములపట్ల విముఖత కల్గియుండు అంతర్గతభావము మాత్రమే వైరాగ్య మనబడును. ఆ విధముగ, సామాన్యుడుకూడ, ప్రపంచ సాంసారికజీవితమును గడపుచు, ఆస్తిపాస్తులు కల్గియు, జీవితావసరవస్తువుల ననుభవించుచునే యీ ప్రపంచ జీవితములోనే వైరాగ్యమును సంపాదింపవచ్చును) ప్రపంచ విషయములపట్ల కల్గియున్న అశ్రద్ధభావము ప్రస్తుత మతని కున్న పవిత్ర భగవదాలోచనతప్ప, మిగిలిన ప్రధానేతర విషయముల ప్రభావ మతని హృదయముపై పడకుండ చేయును. అభ్యాసికి తనఆత్మలోనే తాను తన గమ్యస్థానము వెదకికొనుటయే ముఖ్యమైన విషయము. వైరాగ్యమునకై చాలమంది కష్టపడి కృషిచేయుచున్నారు. ఎంత సులభముగా నది యిట లభ్యమైనది ! అతని గమ్యస్థాన దృష్టితప్ప అన్యము లేకుండుటచే విలువలేని ప్రపంచవిషయముల నన్నిటిని అతడు కోల్పోవును.

రాజయోగ ప్రాథమికాభ్యాసము వలననే నీవు వైరా గ్యమును పొందగల్గితివి. నీ వ్యక్తిగతమనస్సు, ఒకవిధముగ శాశ్వతానందస్థితితో జతపర్చబడినది (బంధింపబడినది). మరొకవిధముగా చెప్పవలెనన్న నీ వ్యక్తిగత మనస్సునుండి ఆ యున్నతస్థితివైపునకు మార్గము నేర్పరచుకొంటివి. అనంత

శక్తివంతుడైన భగవంతుని ప్రశాంతత ("తమ్"స్థితి) యొక్క మృదువైన కెరటములు వ్యక్తిగత మనస్సువైపునకు ప్రవహించ నారంభించును. అందుచే కొంతకాలమునకు దానితో నేకీభవింప గలవు.

మన యూహాకందని యేకైక వస్తువేది కలదో దానితో సంబంధమేర్పరచుకొని దానినే ధ్యానించెదము. ఒక అత్యున్నతభాగము మనహృదయములో నుండును. సహజముగా మన మట్టిదానిలో నొకభాగమనియో, లేక దానితో పోల్చదగిన ఏ కొద్దిపాటిదనియో అనుకొందుము. దీనినే మననము చేయుదుము. భగవంతుని తెలిసికొనుటకై, తత్జ్ఞానముతో మన ఆలోచనము ముడిపెైచి దాని సాధింప నొకమార్గమును కల్పించితిము. దీని నభ్యసించుచుండగా, అంధకారమేఘములు విడివడి మానసిక శక్తిప్రభావమున శూన్యమేర్పడును. ఆ శక్తి అతి వేగముతో విజృంభించును. తత్ఫలితముగ వ్యక్తిత్వము నశించి మనస్సు మాత్రమే నిలచును. "చిత్"స్థితి నుండి విడివడిన భాగము వ్యక్తిగత మనస్సని (చిత్తమని) పిలువబడును. అది విడివడినదని ఏల యనుకొందుము ? ఎందువల్లననగా మార్గముతప్పి వ్యవహరించుచున్న మన వ్యక్తిగత మనస్సుపై చిత్ప్రభావము లేకుండుట వలననే! మనమనస్సు ప్రాపంచిక విషయములతో నిండి, ఇతఃపూర్వ మేర్పడిన విషయముద్రలు మాత్రమే కల్గి, సత్యవస్తువు నెంతమాత్రమును తెలిసికొనలేము. ఈ

ప్రాపంచిక విషయముద్రలు మిక్కిలి శక్తివంతములై మన యింద్రియములపై స్వారిచేయును. పరిసర ప్రాంతములును మనస్సులో స్థానమేర్పరచుకొనును. ఇప్పుడే మనస్సులో ముఖ్యమై పవిత్రమైన భగవద్భావమును జొప్పించితిమేని, ఇతః పూర్వముగల విషయముద్రలు పలుచబడ నారంభించి, క్రమక్రమముగ వానిబారినుండి మనము తొలగుదుము. "చిత్" స్థితిలోని ప్రభావముకూడ అనుభవింప బడును. ఇట్లే అభ్యాసము చేయుచున్నచో వ్యక్తిగత మనస్సును, చిచ్ఛక్తివంటి దానినిగా తెలిసికొనగలము. నీ వెప్పుడేవిధముగ నిశ్చయభావమును నీ మనస్సులో కల్గియుందువో, అప్పుడా మనస్సుయొక్క వ్యక్తిత్వము పోయినట్లుగ భావింపుము. సృష్ట్యారంభమున కేంద్రాధస్థానమందలి కదలిక విపరీతమై తరువాత ప్రపంచావిర్భావమునకు కారణమైనది. ఆ కదలికయే సర్వశక్తివంతుడైన భగవంతుని చిత్తముని (First or Super-mind of the Almighty) పిలువవచ్చును. మనకు పుట్టుకస్థాన మదియే. దానిని ప్రథమ మనస్సని పిలువ వచ్చును. ఆ ప్రథమమనస్సునకు వెనుక "కేంద్రము" (Centre)ని పిలువబడు తమ్‌స్థానము (State of Tam) కలదు. ఇది స్పష్టముగ "సహజమార్గముయొక్క దశాదేశ వ్యాఖ్యాన గ్రంథమున" (Commentary on the Ten Commandments of Sahaj Marg.) వివరింపబడి యున్నది. నీ వ్యక్తి

గత మనస్సును ప్రథమ మనస్సుయొక్క స్థితికి తీసికొనివచ్చిన, అక్కడనుండి ప్రథమమనస్సుపైకి దుమికి కేంద్రస్థానమైన భగవంతునిలో ప్రవేశించుటయే మిగిలియుండును. అట్టి స్థితితో నేకీభవించినట్లు తెలిసికొన్నచో సత్యస్వరూపుడైన భగవంతుని తెలిసికొన్నట్లే! అందులో నీవు మున్గి తేలు చుందువు. దాని యంత మెవరికిని తెలియదు. ఆ స్థితి నీకు రాగానే ఎల్లెడల, స్వచ్ఛత, అమాయకత, ప్రశాంతత అనుభ వించగలవు. నిర్విరామముగ నట్టి స్థితిలో నివసించ మొదలు పెట్టినపుడు పై మూడుస్థితులుకూడ పోయినట్లనిపించును. అనగా ఆ మూడింటి భావచ్ఛాయలుకూడ నీలో నుండవు. ఐక్యభావమచ్చట పరిపాలింపబడుచున్నది. మన ప్రాథమికా భ్యాసము వలననే దీనిని పొందవచ్చును. ఈ పద్ధతి ప్రభావ మును జూచి అభ్యాసము ప్రారంభింపుము.

మనము సామాన్యముగా మానవాకారమును ధ్యానింపవలసినదిగా నొక్కిచెప్పుదుము. బహుళః విమర్శకులు దానిని ఆధ్యాత్మికానుభూతికి ఆత్మహత్యవంటి దానినిగా పరిగణింపవచ్చును. ఆ ధ్యానింపబడు మనుష్యుడు ఒక ప్రత్యేక తరగతికి చెందినవాడై, ఆధ్యాత్మికశిక్షణ నిచ్చుటకై నిర్గుణపరమాత్మ (Immaterial Absolute) నుండి వచ్చిన వాడైనను లేక స్వయంకృషితో, శిక్షణ నిచ్చుటకు తగిన

ఆధ్యాత్మిక పరిణతిపొందిన వాడైనను నష్టముండదు. మనము యు. పి. ఫతేఘర్ కు చెందిన సమర్థగురు శ్రీ మహాత్మారామచంద్రజీ మహారాజుగారిని ఉదాహరణముగా తీసికొందుము. ఈయన విషయము కొలది కాలములోనే ప్రకాశితమై ప్రపంచ మూ తరువాత నెల్లప్పుడును అతనిని గుర్తుంచుకొనును. అతడు ప్రకృతిలో నైక్యమై యున్నాడు. అట్టి గొప్ప మహాత్ముని ధ్యానించినయెడల మనము వెదకు చున్న వస్తువు దానియంతట నదే వచ్చును. రేఖాగణిత పద్ధతిలో చెప్పవలెనన్న A, B కి సమానమై, C, A తో సమానమైన, C, B తో సమానమగును. అట్టివానిని మీరు గురువుగా నెన్నుకొన్నచో మీ జీవిత సమస్య సులువుగా పరిష్కరింపబడును. నేనొక ఉదాహరణ మిచ్చెదను. అర్జు నుడు కృష్ణుని "నిన్ను పూజించువారు కొందరు, భగవంతుని పూజించువారు కొందరు. ఇందులోఎవరు గొప్పయోగులు?" అని యడిగెను. కృష్ణభగవానుడు "స్థిరవిశ్వాసముతో నన్ను పూజించువారు ఉత్తమయోగులు. సర్వవ్యాపి, సర్వజ్ఞుడు, సర్వశక్తివంతుడునైన నిర్గుణబ్రహ్మ ను పాసించువారు ఎక్కువ కష్టపడవలసి వచ్చును. ఎందువల్లననగా, నిజానికి ఈ మార్గము అతికష్టము. స్వయంకృషితో నొక వ్యక్తి దీనిని దాటుట దుస్సాధ్యము." అని సమాధానమిడెను. మన ధ్యేయవస్తువగు, అట్టి మహాత్ముని ప్రేమించితిమేని, అతనికి

సత్యాద్భుత శక్తులుండుటచే, ప్రకృతిశక్తి అతనిగుండా మనకు ప్రసరించును. చెడుప్రవర్తనచే పాడైన మన భావములు, అనుభవములు, స్వస్వరూపముల దాల్చి పరమ పవిత్రము లగును. స్వస్వరూపములనగా మొట్టమొదటగా మానవాకార మును దాల్చునప్పటి స్థితులని నా యభిప్రాయము. మన లోక వ్యవహారములు అనియతము లగుటచేతను, మనస్సు శిక్షణ లేని దగుటచేతను, అట్టి ఉత్తమ ఆత్మగల మహానుభావుని శరణు వేడెదము.

ధ్యానము

రాజయోగములో మనము సామాన్యముగా ధ్యానమునతో ప్రారంభించెదము. అట్లుచేయుటలో గొప్పతత్వార్థము గలదు. ప్రపంచవిషయములతో మనమెప్పుడును తీరిక లేక యుందుము. మనమేమియు చేయకున్నచో, తీరికసమయములో మనభావములకు రెక్కలున్నట్లు అనిపించును. మనమెల్లప్పుడు నియమరహితులమై, గందరగోళములో నుందుము. మనవ్యక్తిగతమనస్సు అట్టిస్వభావమున కలవాటు పడినది. మన మీ విధముగ నంతయు తల్లక్రిందులు చేసితిమి. మన పనులు ఆలోచనలు చెడుప్రవర్తనలో ఎక్కువ బాధ్యత వహించును. వివిధాలోచనలతో సంబంధము పెట్టుకొన్నచో మన తీవ్రానుభవములమీద నింద్రియములమీద వానిముద్ర పడును. ఇంద్రియములన్నియు పాడై, చెడుత్రోవ పట్టును. అది చాలాకాలము కొనసాగగనే వానిని మరింత చెడగొట్టుదుము. ఆ విధముగ నింద్రియాదులపై బడిన మచ్చలు, వానిని విజ్ఞానవివేకములు లేని రాళ్ళవలె ఘనీభవింప చేయును. ఆత్మకు నిస్సందేహముగా నష్టిమార్పుండదు. కాని ఆటంకములు సంస్కారములు మొదలగు వానిచే, పట్టు పురుగు చుట్టు గూడేర్పడినట్లు ఆత్మ కప్పబడియుండును,

అప్పుడేమి సంభవించును? ఆత్మపదార్థములోనికి తొంగి కూడచూడలేము. ఇక దానిని తెలిసికొనుటయెట్లు? క్రూర భావముల, వ్యవహారముల ఫలితముగ మనము వివేకమును, సరియైన జ్ఞానమును చెడగొట్టుకొందుము. ఈ స్థూల్యస్థితిని, పైన చెప్పినరీతిగా, చేరుకొన్న వారు రాజయోగపద్ధతి నంగీక రించుట కిష్టపడరు. అందుచేతనే కొందరు ప్రజలు మనము చెప్పినదానిని వినిపించుకొనరు. ఏదో ఒక విధముగ భగ వంతునిచేర వారు కృతనిశ్చయులై యున్నచో, గురుశక్తి వారిపై పనిచేయును. ఈ సందర్భములో, నావరించియున్న వాసనలచీల్చి, చిక్కులను తొలగించగల "ప్రాణాహుతి" శక్తిగల గురుసహాయమువల్ల మాత్రమే వారి పరిస్థితి చక్క బడునని చెప్పగోరుచున్నాను. (ఆలంకారికముగ పద్మములని (**Lotuses**) పిలువబడు) చక్రముల (**Chakras**) పై ధ్యానము చేయవలసినదిగా అభ్యాసి చెప్పబడును. మనము సామాన్య ముగ హృదయమందు ధ్యానము నిల్పెదము. హృదయము రక్తప్రసారణ కేంద్రము. రక్తమును పరిశుభ్రముచేసి వివిధ నరములకు, కణముల కది ప్రసారముచేయును. ఇప్పుడు ధ్యాన కేంద్రముగా హృదయమును తీసికొన్నాము. శరీరమున ప్రవహించు రక్తమంతయు తత్ప్రభావము కలిగియుండును. మన ఆలోచనలవల్ల, వ్యవహారములవల్ల నేర్పడిన స్థూల్యము కరగిపోవును. హృదయముపై ధ్యానము నిల్పిన మొదటి దినముననే మనము పొందగల మొదటి లాభమిది. రాజ యోగ ప్రాథమికదశలో ధ్యానము చేయవలసిన అవసర

'మేమియని కొందరు ప్రశ్నింపవచ్చును. సమాధానము సులభము, స్పష్టమునై యున్నది. చంచల స్వభావమున కలవాటుపడిన మన వ్యక్తిగత మనస్సును ఒక స్థానములో నిల్పుటకు ప్రయత్నించుచున్నాము. ఈ యభ్యాసమువలన మన వ్యక్తిగత మనస్సును సరియైన మార్గములో నుంచుచున్నాము. ఎందువల్లననగా నది దీనిస్వభావమును మార్చుకొనుచున్నది. దీనియనంతరము సహజముగా మన ఆలోచనలు తప్పుడు మార్గమునకు పోవు. మనము మొదటజన్మించినపుడు సంపూర్ణులమనియు, భగవంతునితో మనమందరము సన్నిహిత సంబంధము కల్గియున్నామనియు, హిందువుల విశ్వాసమే కాక నిజ్జముకూడ నై యున్నది. కాలము గడచినకొలది క్షీణించి, తత్ఫలితముగ నేడు మానవత్వముయొక్క అధమ స్థితిలో నున్నాము. మనలోని యీ మార్పునకు కారణమెవరు? మనమేగాని మరెవ్వరునుగారు. మనల నంతర్గతముగ చెడగొట్టుకొన్నదియు మనమే! భగవత్సామ్రాజ్యమునకు దూరముగ అంధకారకూపములో పడద్రోసికొన్నదియు మనమే! మనలో నీ నాశము కల్గించుకొని మన చెడ్డ నడతలు, చెడ్డ ఊహాలతో వల నల్లుకొని అందులో చిక్కించుకొన్నదియు మనమే! ఇప్పుడు "అధః ప్రసారమున" (Downward Motion) మనము మొదటిలో అవతరించిన స్థితికి తిరిగి చేరవలెనని కోరుచున్నాము. భగవంతుడు జగత్తును సృష్టించుటకు కేంద్రాథస్థానమున చైతన్యము కలుగ చేసెను. వివిధ వర్ణముల దారములతో నల్లిన వల

వలె, ఆ సృష్టిని పూర్తిచేయుటకు తన మనశ్శక్తి నుపయోగించినాడు. అట్లే మనమును ఏదోయొకస్థానము వద్ద మన కేంద్రశక్తి నుపయోగించెదము. సృష్టిలేనపుడు మన మనశ్శక్తియు, భగవన్మనశ్శక్తియు నొక్కటే. ఈ జీవులు క్రిందకు వచ్చినను మరల తిరిగి వానిలో ప్రవేశించినను కేంద్రము (తరువాత నీ గ్రంథములో చెప్పబడినది) నందు చేరినను, అతడు మాత్రము కేంద్రమువద్దనే యుండును. అట్లవతరించిన మనము రంగు రంగుల ఆలోచనల దారములతో వల నల్లుకొని అందులోనే యింతకాలము నుంటిమి. ఇప్పుడు మనము మన కేంద్రమునకు పోదలచినాము. దానికై జీవములనన్నిటిని మొదటి స్థితికి తీసికొని వెళ్ళుట సహజ పద్ధతి. మన మవతరించు సమయముననున్న మన ప్రళయ స్థితిని కల్పించుకొనుటకే మనము ధ్యానములో మనస్సు నిశ్చలముగ నొకే స్థానము నొద్ద చేరునట్లు చేయ ప్రయత్నింతుము. ధ్యానములో హృదయమందు దృఢ సంకల్పము కల్గి యుందుము. అది దాని పరిసరములకును వ్యాపించును.

అక్కడనుండి మనసంకల్పము శరీరమందలి చక్రముల కన్నింటికి వరకు వ్యాపింప నారంభించును. ఆ విధముగ నన్ని చక్రములు ప్రకాశింప నారంభించును. మన సంకల్ప వృత్తము వివిధ ప్రాంతములగుండా బోవుచు చిట్టచివరకు అత్యంతాంతర్గత వృత్తమున నిమగ్నము గా నారంభించును.

అచ్చట కొన్ని సమయములందు మిఱుమిట్లుగొల్పు కాంతిని చూడగలము. ఎందువల్లననగా నీ హృదయమునుండి ప్రస్తుతము నీవున్న స్థానమువరకు నీవొక మార్గమేర్పరచు కొంటివి. ఆ తరువాత నీవు పురోగమించుచున్న కొలది ఆ కాంతి అదృశ్యమై పోవును. అంతేకాక వివిధ మాయా స్థితులతో నీకు సంబంధము కల్గును. ఆ మిఱుమిట్లు గొల్పు కాంతి అచ్చటనే ఉండును. దానిని దాటగనే ప్రశాంత వాతావరణములో నున్నట్లు తెలిసికొనగలము. ఇచ్చట భగవత్సామ్రాజ్యము ప్రారంభమగును. ఆ తరువాత వివిధములైన స్థితులగుండా మనముందరము పోవలసియున్నది. అవి యన్నియు నీ సందర్భమున చర్చించుట అనవసరమగుటచే విడిచివేయుదుము. ఇప్పుడు నీ ధ్యానము నిన్ను ముఖ్యగమ్య స్థానమునకు తీసికొనిపోవుచున్నది. హఠయోగాభ్యాస మిట్టి ఫలితము నీజాలదు. "ఆజ్ఞా" చక్రము తరువాత నది పని చేయదు. (రాజయోగముయొక్క భాగమైన ధ్యానము) ఇది మాత్రమే నిన్ను చివరివరకు తీసికొనిపోవును. కేంద్రమును జేరుట కన్యోపాయము లేదు. కేంద్రమునుండి వచ్చిన యొక్క సంకల్పమే యింత పెద్ద ప్రపంచమును సృష్టించినదని తెలిసి కొంటిమి. మన చెడు ప్రవర్తనచే పాడైపోయినను, అట్టి కేంద్రశక్తియే మనయందును గలదు సహజముగు నా శక్తినే మన ముపయోగించెదము. ధ్యానముద్వారా ఆ శక్తినుండియే

పనిచేయుదుము. ఈ విధముగ, సహజముగా, ప్రకృతి శక్తితోనే ముందునకు సాగుదుము.

మనము ధ్యానించు సమయమున మనలోని కేంద్ర శక్తి జాగృతమగును. మూగుచున్న మేఘముల నది తొలగించి, నశింపజేయును. అభ్యాసికి మాత్రమే అది తెలియును. అనుభవపూర్వకముగా మాత్రమే యిది తెలియనగును. వెంటనే శాశ్వతానంద రసప్రవాహమున నీదులాడుచున్నట్లు గమనింపగలవు. సర్వము నిక్కడ నంతమగును. ఇచ్చట ప్రపంచముతో సంబంధముండదు. మనస్సు శిక్షితమైనది. దానియంతటనదే క్రమబద్ధమగును. ఇంద్రియములు వశము కానారంభించును. వానిపై నీకాధిపత్యము వచ్చును. నీపై నీకు ఆధిపత్యమనగా, ప్రకృతిపై నాధిపత్యమన్నమాట. మార్గము సుగమముకాగానే, ప్రకృతికృషి నీ అధీనములో నున్నట్లు కన్గొనగలవు. అనగా నీయంతట నీవే పని ప్రారంభింతువు.

హృదయస్థానము

హృదయము రక్త మాంసములతో నేర్పడినది మాత్రమేయని సామాన్యముగా ప్రజలు తలంచెదరు. హృదయమన్న భావమెప్పుడు వచ్చినను, వారు దాని స్థితిని పై విధముగనే తలంచెదరు. హృదయస్థాన సమగ్ర పరిశీలనలో నిది యొక పరిమితిని మాత్రమే తెలియజేయును. అది నిజానికి బాహ్యాంతర విషయము లన్నింటిని ఇముడ్చుకొన్న ఒక విశాల వృత్తము. ప్రథమ మనస్సు తరువాతిస్థితియంతయు హృదయస్థానమునకే చెందును. సమస్త "చక్రములు" దాని పరిధిలోనే నిర్మింపబడినవి. మరొక విధముగ చెప్పవలెనన్న ఆ చక్రములన్నియు హృదయస్థానములో నొకభాగమన వచ్చును. మానవుడు దాటగల సమస్త స్థితులు దానియందు దాగియున్నవి. విశిష్టజ్ఞానసంపత్తి (Super Consciousness) అచ్చటగలదు. "సుషుప్తి" దానిలో నొకభాగము. బాతుల వలె మనమందరము ఆస్థానములో నాడుకొనుచున్నాము. స్వర్గమందలి విముక్త జీవులతో పరస్పరము సంభాషించగల స్థితి యిచ్చటనే బయలుదేరును. వ్యక్తిగత మనస్సు యీ ప్రాంతముననే తన పాత్ర నటించును. అది భగవంతుని ముఖ్య రక్తనాళము. దానిగుండా పోనిచో మనము భగవం

తుని చేరలేము. నారదుడీ ప్రాంతమున భగవత్సంకీర్తనము చేయుచుండును. ఎక్కువమంది ప్రజలు తమ శరీరమును తప్ప మరేమియు తెలిసికొనలేరు. వారి ఆలోచనలన్నియు దానిపైనే కేంద్రీకరించియుండును. శరీరమొక్కటి మాత్రమే కాపాడుకొనదగినదిగా వారుభావింతురు. వారికదే సమస్తము. వారి శరీరము నశించుట వారి కిష్టముండదు. రోగగ్రస్థము కాగానే వైద్యులచుట్టు మూగుదురు. శరీర రక్షణమే వారి సర్వస్వముగా భావించెదరు. వారిలో నూగులాడుచున్న యీ భావములనుండి వారు స్వతంత్రము కాగోరరు. యజమాని యైన శరీరమునకే వారు సేవ చేయుచున్నట్లుందురు. వారి దృష్టిలో ఆత్మకు విలువలేదు. వారి కది అప్రధానవిషయము. పైగా వారికి తీరికయుండదు. వారి శరీరముచుట్టు ఎన్ని వృత్తముల నేర్పరచుకొనిరో! అసలు శరీరమే స్థూలమైనది. దానిపై పదేపదే సుత్తిదెబ్బలుకొట్టి దానినింకను ఘనీభవింప జేసిరి. వారిభావము లిప్పుడెక్కడ నుండును? శరీరముపైనా? లేక లోపలనా? ఒకానొక విషయమును నొక్కిచెప్పినపుడు ఇది వరలో దానిగురించి ఏర్పరచుకొన్న భావముల కనుగుణముగా అభిప్రాయములు ముందునకు వచ్చును. శరీరమునకై కృషిచేయుటయన్నది యింతకుముందేర్పరచుకొన్న భావము. ఇప్పుడు శరీరమునకై కృషిచేయుచున్నావు. అట్టి శరీరముతో సంబంధముకల్గి దానినింకను స్థూలతరము చేయుదువు. సహజముగా స్థూల శరీరమునుగురించి (తాకి) వచ్చిన నీ భావములును స్థూలములే యగును. ఏదో విధమగు శరీర సంబంధ

భావము లుండుటచే నంతర్గతముగా కొంత స్థౌల్యము కలదు. పరస్పర స్థౌల్యసంబంధముకల్గి అవి శరీరములోనే ఏకీభవించి నవి. ఇప్పుడు నీవు లోపల అక్షముగల్గి, ధృవములుగల ఒక ఘన గోళమువలె నిర్వచింపబడదగియుందువు. శరీరమునందలి కొన్ని అవయవములు నీ వెరుంగుదువు. గుండె కొట్టుకొనుట నీకు తెలియును. ఉచ్ఛ్వాసనిశ్వాసములను గుర్తింపగలవు. వీని యన్నిటిని కొన్ని అవయవములు పనిచేయుచుండుటతో ముడిపెట్టెదవు.

ఈ అవయవము లన్నియు శరీరమందలి వివిధ స్థలము లలో అమర్పబడినవనియు మీకు తెలియును. కాలేయము, హృదయము, ఊపిరితిత్తులు అన నేమియో మీకు తెలి యును. మీరు నిజముగా స్థూల శరీరముయొక్క పాత్రతో ఏకమై అభినయించుచున్నారు. ఇది తప్ప మీ మనసులో నేమియు నుండదు. నిజమైన వస్తుతత్వములు మీకు తెలి యవు. ఈ నాటకములన్నియు నెక్కడ ఆడబడుచున్నవో మీకు తెలియవు. మీ భావములలోనే మీరెగురు చున్నా రని మీకు తెలియదు. మీకు మీరే మార్గము పూర్తిగ తప్పి చెడిపోయితిరి. ఇవన్నియు నెందువలన సంభవించినవి? అట్టి భావములు మనస్సులో మెఱయనేల ? వాని రాక కాధారమేమి ? వీని కర్మములన్నియు నెవరి హస్తములం దున్నవి ? లేక వీని పరిపాలకు డెవ్వడు ? హృదయమే గాని మరెవ్వరును గాదు. మీకు మీరే హృదయము నింత

నాజూకుగా మార్చుకొని యిట్టి ఫలితములను గొనితెచ్చుకొంటిరి. దీని తరువాత ఫలితము కలత చెందుట మాత్రమే! ఈ ఆలోచనలన్నియు హృదయము వలన కల్గును. తరువాత మీ ప్రవర్తనలన్నియు హృదయముచేత మాత్రమే ఆజ్ఞాపింపబడి క్రమపరుపబడును. మొట్టమొదటనే తెలివి తక్కువగా చేసినచో చెడిపోవుటకును, తెలివిగా చేసినచో బాగుపడుటకును, హృదయమే బాధ్యత వహించును. అనగా నన్నింటికి హృదయమే యజమాని. దానికదే వశీకరణ కేంద్రము. మీలో గల హృదయపరిస్థితి యిట్టిది. వివిధ మార్గములలో చిత్ర విచిత్రముగా నది పనిచేయుచున్నది. సృష్టిచేయు సంకల్పముతోనున్న భగవంతుని ముఖ్య రక్తనాళము దానిగుండా పనిచేయుచున్నది. మీహృదయము లోలకమువలె కొట్టుకొనుటకు కేంద్రాధోభాగమున అదృశ్యచలనముయొక్క ఫలితమేకాని అన్యముగాదు. అట్టి అదృశ్యచలనములతో సంబంధము కల్గియుండుటచే యథాశక్తిగా తన స్థలములో హృదయమును అట్టి పనియే చేయుచున్నది. ఆ విధముగా కేంద్రాధోభాగమున అదృశ్య చలనము చేయు పని యెట్టిదో దాదాపు యిదియు నట్టిదే! ఓహో! చూడుడు! అదృశ్య భగవచ్చైతన్యమునకు దృశ్యమాన రూపమిదియే! ఇది మహాసముద్రపు నీటిబొట్టు. ఇదియు కేంద్రమునుండి వచ్చిన యొక అంశము మాత్రమే! పరిమిత భావముతో నా శక్తియే యిది. ఆ చైతన్యమనంత శక్తివంతమైనది. హృదయపరిమితియు మీ సంకుచిత స్వభావ ఫలితముగా

నేర్పడినదే! అదృశ్యమైన చైతన్యములు ప్రపంచ సృష్టికి ప్రధాన నాళమునుండి యవతరించి, విశాలాకాశ వృత్తము నందు తుంపరలుగా వ్యాపించినవి. నిస్సందేహముగా వృత్తాకారములో తిరుగు నీ చైతన్యములు ప్రపంచము నేర్పరచినవి. మన చుట్టును భగవంతునిచే సృష్టింపబడిన ఆకృతులను అదృశ్యమైన చైతన్యములేయని గ్రహింపగలము. ప్రపంచములోని యత్యద్భుత ఫలితములను దెచ్చిన ఆ మహాశక్తితో మనకు సంబంధము గలదని యిది స్పష్టము చేయును. ఆ విధముగ ప్రపంచములోని సర్వపదార్థములు ఒకదానికొకటి సంబంధము లేనట్లు కన్పించినను, తుది కివియన్నియు ఆ యొకే వస్తువునకు సంబంధించియే యున్నవి. ఆ విశాల వృత్తముగుండా సంచరించు వానిలో మన హృదయముకూడ నొక భాగమని గ్రహింపగలము. మన మనశ్శక్తి చేతనే మనము పరిమితులను కల్పించుకొంటిమి. అందుచేతనే మన హృదయము యొక్క అంతర్వ్యాప్తము, పైన చెప్పిన వానినుండి విడివడినట్లు కనుగొందుము. ప్రతిది యీ ప్రాంతములో నుండునదే. జీవరాసులన్నియు, మార్పునొంది బయలుదేరిన స్థలమును చేరుకొన్నపుడు ప్రళయము వచ్చును. జీవులు (సర్వ వస్తువులు) ప్రస్తుతస్థితిని పొందుటకు ముందు, వృత్తాకారపు కదలికలు కొన్ని స్థలములం దెక్కువగను, కొన్ని స్థలములందు తక్కువగను కల్గును. విద్యుచ్ఛక్తిని పెంపుజేయు బ్రాకెట్ల (నిరోధకములు)వలె పై స్థానములు నిరోధక శక్తిని పెంపొందింపజేయుటకు తోడ్పడును. అట్టి ప్రతి నిరోధక స్థానము సదా

చేయుపనినిబట్టి ప్రత్యేక నామముగల పద్మము (చక్రము)గా గుర్తింపబడినది.. అందుచే నవియన్నియు హృదయస్థానమని పిలువబడు వృత్తములో నిమిడియున్నవి. ఇందు ప్రతి చక్రమును చేయుపనులు ప్రత్యేకముగా నుండును. మానవుల ఆధ్యాత్మికాభివృద్ధి కొంతవరకే చక్రములపై నాధారపడి యున్నది.

ఏదోవిధముగా పెద్ద వృత్తమును దాటితిమేని యిక మనకు మిగిలినది ఈ సృష్టికి కారణమైన ప్రథమ మనస్సే! వాని వెనుక జీవిత గమ్యస్థానముగు కేంద్రము గలదు. ఆ కేంద్రస్థానము ఒక పెద్ద కోడిగ్రుడ్డు ఆకారమును గల్గియుండును. ఎందువల్ల ననగా ఆ చైతన్యములు ఆ మార్గములో కదలును. దాని క్రింద నేదో యున్నదని మనమేల యనుకొందుము? భగవచ్ఛక్తి ప్రవాహము ఈప్రాంతమున నిండుగా ప్రవహించును. దాని క్రింద నొక గొప్పపరమ రహస్య మిమిడియున్నది. నీ వొక చీకటి ప్రాంతములోనికి వెళ్ళినపుడు కన్పించు కణముల వంటివి, యీ చైతన్యపు కదలికల కారణముగా వచ్చుట నున్నవి. ఇది నీ జీవితములో నిత్యము జరుగుచునే యుండును. నీవొక చీకటి గదిలోనికేగినపుడు గుండ్రని కాంతి కిరణములను చూడగలవు. ఇవి యన్నియు పవిత్ర భగవత్ప్రాంతములోను గలవు. ఆ వృత్తములోగల యీ కాంతి కిరణములు వివిధ శక్తులు గలవై యున్నవి. నీవు రాజయోగము

గుండా పురోగమించినపుడు నవి పూర్తిగ నంతమగువరకు కరగిపోవును. ఈ వృత్తము పై భాగమును చేరగనే అభ్యాసికి, రకరకముల శక్తులు కలుగ నారంభించును. ఒక్కొక్క గ్రంథి విడివడుట యనగా ఒక్కొక్క శక్తి వచ్చుట యన్నమాట. సమర్థుడైన రాజయోగ గురువు పై భాగము మృదువుగా నుండుటకు వాని నణచివేయును ఆ విధముగా నణచుటవలన కల్గినశక్తి అభ్యాసికి దానియంతటదే వచ్చును.

పై నుండి వచ్చునట్టి చైతన్యఫలితమే అట్టి ప్రతికాంతి కణము. వీనినన్నింటిని లేకుండ చేసికొన్నప్పుడు నీవు దాని అత్యున్నతస్థితికి చేరగలవు. వాసనల నన్నింటిని పూర్తిగా నశింపజేసికొన్నచో మొట్టమొదటగా నీవీ ప్రపంచములోనికి వచ్చుటకు ముందున్న ప్రశాంతతను అనుభవించ గలవు ఎల్లెడల శాంతి వ్యాపించును. నిరాడంబరత్వము సమీపములో నుండును. ఫలితము స్వచ్ఛత. హృదయస్థానమందలిచక్రములో బ్రాకెట్లును (నిరోధకములను) భగవంతుడొసంగియున్నాడు. అవి సడలుట ప్రారంభించి, గుర్తులు మాసిన తర్వాత ఆగిపోవును. చక్రముల ప్రభావమింకెంతమాత్రము నుండదు. అన్ని ప్రతిబంధకములను నీవు తొలగించెదవు. ప్రతి పనికి ఫలితముండుట సహజముగాన, ప్రతిబంధక మొక్కొక్కటి తొలగగనే, ఒక్కొక్క ఫలితము వచ్చును. చక్రములలో

మూలమూలలందున్న కిరణములు అదృశ్యము కాజొచ్చును. సత్యవస్తువుతో పదార్థ సమ్మేళనముతో వచ్చిన కాంతి క్రమక్రమముగా తగ్గుచు పూర్తిగ నదృశ్యమగును. ఇంక నీ హృదయ స్థానములో మిణుమిణుకుగొల్పు కాంతిగల భాగములు కొన్ని గలవు, కొన్ని సంస్థలలో ప్రజలు కొన్ని సమయములందీ కాంతినికూడ ధ్యానించెదరు. దానినే సరియైన దానిగా తలంచి కుతూహలముగా, దృఢదీక్షతో వెంబడించెదరు. ఫలితముగా నీకాంతి ఎక్కువగా లోపల ప్రవేశించుటకవకాశము కల్పించుచున్నారు. కాంతిశక్తి పట్టుటకు స్థలమున్నంతవరకు నిస్సందేహముగా పెరుగును. కాని నిజము చెప్పవలెనన్న, వారు స్థూలరూపములోనున్న "మాయ" యొక్క అంచున ఉన్నారు. కాంతికి నేను "స్థూల"మను పదము చెప్పెదను. శాస్త్రజ్ఞులు దానిని వ్యతిరేకించవచ్చు గాని, కాంతియు చీకటియు గాని సత్పదార్థము దృష్ట్యా వారు సరిగా నాలోచించినచో మొదటిది రెండవ దానికంటె భారమని గ్రహించెదరు. ఇది సామాన్యముగ "త్రికుటి"లోను తరువాతను సంభవించును. శరీరముయొక్క పైభాగము యీ పెద్ద చక్రముయొక్క చివరనే యున్నది. ఈ పెద్ద చక్రముయొక్క రంగ మటువంటిది. కేవల మనుభవింపదగిన అనేక విషయము లీ విశాల చక్రమున గలవు. మాటలతో వానిని చెప్పలేము. ప్రకృతి యొక్క వివిధ శక్తులు నిచ్చట నివసించును. అత్రి ఋషి యిచ్చట ప్రవర్తించుచున్నాడు. వేలకొలది సంవత్సరములు

గడచినను, యీ చక్రమును దాటి యతడు పైకేగలేదు. అగస్త్య ఋషి యీ ప్రాంతముననే వర్తించుచున్నాడు. ఈ ప్రాంతమును దాటిన వ్యక్తినుండి వారాజ్ఞలను పొందు చున్నారు. ఇంతేగాక యీ ప్రాంతముననే పనిచేయు ఋషు లనేకులున్నారు. నేనొక ప్రకృతి రహస్యము చెప్పు చున్నాను. విష్ణుమూర్తిని భగవంతుడని పూజించు చున్నాము. ఇవ్వేళ అతని శక్తిని తెలియజేయుదును. సృష్టిని రక్షించుటకై, వివిధ కణములను సరియైన రీతిలో నుంచుచున్నాడు. అతని కృషియంతయు నీ ప్రాంతము లోప లనే యున్నది. ఈ వృత్తమును దాటితినని చెప్పగల దేవుడెవ్వడును లేడు. శక్తిని స్వాధీనపరచుకొని సాధనమును చేకూర్చుకొన్నచో, దేవతలకంటె నత్యున్నత దశకు మానవుడు మాత్రమే పోగలడు. నిజానికి మన స్వాధీనములోగల శక్తిచే దేవతలకు, మనమే శక్తిని చేకూర్చుచున్నాము. "మన" మనగా ఈ ప్రాంతమును (అనగా హృదయ ప్రాంతమును దాటి ప్రథమ మనస్సులో చేరినవారు) దాటినవారని నా యభిప్రాయము. అంతేకాదు. ప్రథమ మనస్సును కూడ దాటిన వారని చెప్పవలెను. అప్పటికిని సరిపోదు. ప్రథమ మనస్సును దాటికూడ చాలదూరము కడచినవారని తప్పక చెప్పవలెను.

గురూపదేశము ననుసరించి పెద్దదైన హృదయస్థానము దాటుట సులభమైయున్నది. కాని ఆ గురువు అన్ని స్థానము లను దాటి పైకేగినవాడై ప్రాణాహుతి శక్తి కల్గినవాడై

నచో మాత్రమే అట్టి సమర్థత గలవాడగునన్నది గుర్తుంచు కొనుము. అభ్యాసిపక్షమున, దృఢదీక్షయన్నది నిస్సందేహ ముగా కావలయును. ఈ విషయము కన్పించినంత కష్టముగా నుండదు. సూక్ష్మమైన వస్తువును సాధించుటకు అభ్యాస కులు క్లిష్టపద్ధతుల ననుసరించెదరు. అది యీ మార్గములో ముఖ్యాటంకముగా నున్నది. ఈ పెద్ద ప్రాంతమునకు చేర్చు నిచ్చెనలో కిందిమెట్లపై నే నారదుడుండెను. హృదయస్థాన ములో నొకమూల, నిస్సందేహముగా నారదుడు వీణ వాయించుచుండెను. హృదయములో వినిపించు శబ్దమును మాత్రమే అతడు గ్రహించెను. హృదయములో నుత్పత్తి యగు తక్కువరకపు శబ్దములో నతడు నిమగ్నుడయ్యెను. ఇంక మిగిలిన పెద్దపెద్ద ఋషులసంగతి చెప్పదలచుకొనలేదు. వారి నిజస్థితి తెల్పినచో ప్రజలు నాపై విరుచుకొని పడుదు రని భయపడుచున్నాను. కాని యతడెవ్వడైన కానిండు, నా ప్రతినిధికి మాత్రము వీరి విషయములు నేను స్పష్టపరచ వచ్చును. నేను చాల విషయములు బయటపెట్టవలసియున్నది. అందులో కొన్ని నా జీవిత కాలములోనే ప్రకాశితమగును. భౌతికదేహము పోయినతరువాత కొన్ని బయటికి రాగలవు.

హృదయస్థానము దాదాపు ఆపాదమస్తకము వ్యాపించి యున్నది. భగవంతుని సర్వసృష్టియు నీ వృత్తములోపలనే యున్నది. ఈ పని విభజింపబడి వివిధేంద్రియములచే చేయ బడుచున్నది. హృదయ స్థానమందలి మధ్య భాగమునకు కిందుగా పోయినచో నెంతోమంది పనిచేయుచున్నట్లు గమ

నింపగలము. ఆ పనులు వాని వానికి నియతములైన పద్ధతిలో జరుగును. భగవచ్ఛక్తులను వారిలో గమనింపగలము. ఆ శక్తులు యథాతథముగా ఉపయోగింపబడును. ఇది యొక పెద్ద ప్రకృతి యంత్రాగారము.

భౌతికత్వము నధిగమించి, స్వయంకల్పిత శక్తిని నిశ్శేషముచేసిన, సృష్ట్యాదినున్న స్థితిని నీవు చేరుదువు. దీనినే తిప్పి చెప్పవలెనన్న నీ హృదయస్థానమందలి గ్రంథులను విడదీసికొన్నచో శాంతివ్యాపించి, ప్రాముఖ్యము వహించును. అచ్చటగల ప్రతిది (ఇప్పుడచట మూలస్వరూపమున్నది) ప్రశాంతముగను సూక్ష్మముగను కన్పించును. నీచే సృష్టింపబడిన దేమియునుండదు. కణములు మొదలగునవి అదృశ్యమగును. మెఱుపుకాంతికూడ తగ్గి క్రమక్రమముగా నదృశ్యమగును. ఇప్పుడు భారమేమియు నుండదు. దాని యందలి సత్యమును గ్రహించుస్థితికి రాని ఆత్మకు ఆ యనుభవము ఊహాతీతమే యగును. ఆత్మకు తన్ను తాను తెలిసికొన వలెనన్నకోరిక ఎప్పుడు నుండును. కేంద్రముతో నేకీభవించినపుడే అది సాధ్యమగును. బాహ్యవిషయములు (ఈ స్థానమందలి పైపొరలు) ఇక నెంతమాత్రము నుండవు. ఈ పెద్దహృదయస్థానములో ప్రకృతిశక్తులు (Cosmic Powers) నివసించును. ఈ స్థానమునుదాటి భగవన్మనస్సు చేరుటకు ముందు భగవత్కృపిలో నుపయోగించు ననేకశక్తులను పొందగలవు. ఆ శక్తులను గురించి యీ పుస్తకములో నేను చర్చించుటలేదు.

ఈ హృదయస్థానమును గురించి నేను వివరించుచున్నాను. దానిని మీరు నా పరిశోధనయనియో, లేక కనిపెట్టబడిన విషయమనియో, లేక కొంగ్రొత్త విషయమనియో మీ యిష్టము వచ్చినట్లు పిలువుడు. రక్తమాంసములతో చేయబడిన హృదయమును 1 వ పటములో చూపబడినట్లు రెండు భాగములు చేయుదును. వృత్తాకారమందలి 'U' అని గుర్తింపబడిన మొదటి భాగము 'L' అని గుర్తింపబడినమిగిలిన దానికంటె ప్రకాశవంతమైనది.



1 వ పటము

ఇచ్చట మూడుస్థానములు గలవు. ఒకటి పైన, రెండవది కింద, ఆ రెంటిమధ్యలో నెక్కడో యొకచోట మూడవది యుండును. పై స్థానము రెండవ పటములో 'A' అనియు కిందస్థానము 'B' అనియు గుర్తింపబడినవి. అచ్చట వివిధములైన మానసిక వృత్తులు(Vrittis) బీజములు సుడివడి యుండును. A B,



2 వ పటము

మధ్య నొకస్థానము గలదు. కొంత రాజయోగాభ్యాసా నంతరము, దాని నొక్కినట్లయిన, ఉత్తమ లోకములందున్న విముక్తజీవులతో సంభాషించగలవు. ఎప్పుడైనా, ఏదైనా, నీ వాలోచించినపుడు, ఆ యాలోచన మొదటగా 'A' లో పుట్టును. 'A' వద్ద పునః పునః ఏది యాలోచించినను దానికి తగినట్లుగానే నీ యదృష్టము మారును. 'B' వద్ద సమస్తేంద్రియ అతిభావములు పోయినట్లు ధ్యానించిన ఫలితము చాల తక్కువ కాలములో పొందగలవు. అది యనుభవముద్వారా తెలియవలెనేగాని దాని నూహించనైనా ఊహించలేవు. మా సహజమార్గపద్ధతిలోని అభ్యాసకులు ఈ స్థానములపై నభ్యాసముచేసి గమనార్హమైన యభివృద్ధిని సాధించుచున్నారు. ఈ రెండుస్థానములమధ్య సాధనముక్రమపద్ధతిలో జరిగినచో, కోరికలు తొందరలో నశించును. A, B ల మధ్యనున్న ఒక స్థానము సరిగా నుపయోగింపబడనిచో నాశనము తటస్థించును గాన ఆ స్థానము రహస్యముగా నుంచబడినది. అందుచే నే నాస్థానమును బహిర్గతము చేయుటలేదు. 'U' అని గుర్తింపబడిన పై భాగము హృదయములో ప్రథమస్థానము. 'L' అని గుర్తింపబడిన క్రిందిభాగము హృదయములో ద్వితీయస్థానము. పై భాగము గొప్పఋషులు చేరు స్థానము. ఎన్నో యజ్ఞయాగాదులు, ఎంతో తపస్సు చేసినమీదట వారీ స్థితికి వత్తురు. దగ్గరలో నున్నను, నిజముగా నర్హత గలవానికి మాత్రమేతప్ప, ప్రతివ్యక్తికి నీ స్థితి తెలియజేయ బడదు. క్రిందిభాగము సామాన్యముగా ప్రజాసామాన్య

ముందుస్థానము. తక్కువరకపు విశిష్టజ్ఞానము (Super Consciousness of the inferior type) 'U' అని గుర్తింపబడిన స్థానములోనుండును. ఈ స్థానములో నున్నపుడు భగవద్విషయజ్ఞానము తెలిసికొనుటకు ప్రారంభించెదవు. ఈ తక్కువరకపు విశిష్టజ్ఞానమునైనను ప్రపంచ విషయోన్మత్తుడైన మానవుడు పొందలేడు. A, B స్థానములను శుభ్రపరచుకొనుచు పైభాగములో ప్రవేశించితివేని ఇంకొకరకమైన విశిష్టజ్ఞానము పొందుట కర్హత సంపాదించుకొందువు. 'B' అను స్థానమును పూర్తిగా శుభ్రపరచుకొన్నవాడు ఈ తరువాత చెప్పబోవు విశిష్టజ్ఞానపరిధిలో ప్రవేశించు శుభవార్తను బొందగల్గును. A, B స్థానములను సరియైన కొలతలతో తెలుపుచున్నాను. శరీరమందలి యెడమ భాగమున అనగా ఎడమ ఊపిరితిత్తికి అడుగుభాగమునకు దగ్గరగా హృదయమున్నది. ఎడమచంటి మొనకు తిన్నగా కుడివైపుగా రెండువేళ్ళదూరము కొలువుము. అటనుండి సరిగా క్రిందకు మూడువేళ్ళదూరము వరకు సాగుము. ఇది A అను స్థానము. A నుండి తిన్నగా క్రిందకు రెండువేళ్ళ దూరము వెళ్ళుము. నీ, క్రింది, ప్రక్కయెముకకు సరిగాపైన B అను స్థానమును కన్గొందువు. కొలతలు ఎవరివేళ్ళతో వారే తీసికొనవలయును. మన విశిష్టజ్ఞానము ఈ ప్రాంతములో పయనించును. అక్కడనుండి ఉత్తమతరగతికి చెందిన విశిష్టజ్ఞానస్థితిని చేరువరకు మూడవపటములో చూపబడినది.



3 వ పటము

హృదయములో (1 వ పటము) పై భాగము (U) కుడివైపుగలదు. ఇక్కడ (3 వ పటము) అదే ఎడమవైపున గలదు. క్రిందిభాగము (L) కుడివైపునగలదు.

ఇక్కడ A_1,B_1, అను రెండు స్థానములు హృదయములోని A, B ల వంటివి గలవు. D_1, అను స్థానములో ఉత్తమ విశిష్టజ్ఞానము (Superior sort of Super-consciousness.) గలదు. A_1, వద్ద వ్యాపించుభావములలో ఉత్తమతరగతికి చెందుటయున్నదిమాత్రమే భేదము. ఉత్తమస్థితులు పరిపాలింప ప్రారంభించుటకు B_1, స్థానమును పరిశుభ్రపరచుకొను బాధ్యత అభ్యాసికి వదలబడినది. హృదయములోని A, B స్థానములను ఎంతవరకు శుభ్రపరచుచుందువో అంతవరకు ఇచ్చటను శుభ్రపడుచుండును. సామాన్యముగా ప్రజలు అధోభాగమని పిలువబడు కుడివైపునకు వెళ్ళెదరు. ఎందువల్లననగా అంతకంటే ఉత్తమస్థితిలో ప్రవేశింపగల్గునట్లుగా హృదయమును వారు పరిశుభ్రపరచుకొనలేదు. వారికిగల సమస్త వాసనల

తోను దీనిలో ప్రవేశించుటకు ప్రయత్నింతురు. ఎడమవైపునకు సాగు ప్రయత్నము చేయుచు నసాధ్యమును యత్నించుచున్నారు. అట్టి స్థితిలో శిష్యుని, వాని వాసనలనన్నింటిని వదలించి సరియైన త్రోవలో నడిపించుట, సమర్థుడైన గురువుపై నాధారపడియున్నది. పెద్ద హృదయస్థానములో భాగమైన యిచ్చట ప్రపంచసృష్టి (Cosmos) ప్రారంభమగును. ఇచ్చట అభ్యాసకులు కాంతిని మిక్కిలి ప్రకాశవంతముగా ననుభవింతురు. కాని యిది మన గమ్యస్థానముకాదు. ఈ పెద్దహృదయస్థానము దాటుటకు ముందు దానిని చీల్చుకొని పోవలెను.

అట్లే యిప్పుడు మనము D_2 అని పిలువబడు పైస్థానమునకు వచ్చెదము. నాల్గవపటములో చూపబడినట్లు కుడివైపుభాగము క్రింద స్థానము ఇచ్చట విశిష్టజ్ఞానము యొక్క అత్యున్నతస్థితిని (Superfine state of Super - conscious ness) చూడగలము. ఇది యంతయు హృదయ మండలి 'B' అను స్థానముపై నాధారపడియున్నది. అంతర్గర్భము వరకు దానిని (B) పరి



4 వ పటము

శుభ్రము చేసిన, నిన్ను A_2 అను స్థానమువద్ద నది దింపును. ఆ స్థానము D_2 అను ప్రాంతములో కలదు. విశిష్టజ్ఞానము యొక్క అత్యుత్తమస్థితికి కొలదికింద్గుగా (అనగా పుర్రెవెనుక) "మనఃస్థానము" ప్రారంభమగును. అచ్చట మరల రెండు భాగములు, అట్టి స్థానములనే కల్గియున్నవి. తరువాత నేను చూపబోవు పటములోని స్థానమును చేరుకొనుటకై, పై స్థానములు సులభముగా దాటబడును. సంక్షేపముగానైనను, హృదయస్థానమును గురించి తగినంతగానే నేను చర్చించితిని. అటనుండి మన పురోగతిలో నెదుర్కొను ఉత్తమస్థితులను గురించి యికముందు చెప్పెదను.

68

మనఃస్థానము

హృదయస్థానమును దాటిన తరువాత ప్రథమ మనస్సు (First Mind or Super-Mind of God) లో ప్రవేశింతుము. అక్కడ పొందు ననుభవమును వర్ణించుటకు భాష చాలదు. ఈ పెద్దస్థానమును సూచించు కొన్ని గుర్తులు మాత్రమే కలవు. హృదయస్థానములో మనము పొందు లాభము ఊహాతీతమైనది. మనమిప్పుడంతకంటె గొప్పస్థితిని గురించి మాట్లాడుకొందము. హృదయస్థానముయొక్క సార మచ్చటనున్నది. ప్రస్తుత ప్రపంచముయొక్క స్వరూపము ఆ ప్రథమ మనస్సువలన నేర్పడినదే! అచ్చట నంతయు శక్తియే! కలయికగాని కాంతిగాని లేదు. హృదయస్థానములో అసలు స్వరూపముతో ప్రవేశించునపుడు ప్రశాంతత ప్రాముఖ్యమును వహించునని చెప్పితిమి. ఆ ప్రశాంతతయెట్టిదో ఎవరును ఊహించలేరు. కాని యేదోవిధముగా దానిని చెప్పవలెననిన, హృదయస్థానములో వ్యాపించు ప్రశాంతతను పరిశుభ్రపరచినచో, మనఃస్థానములోగల ప్రశాంత లక్షణమును చూచాయగా తెల్పును. ప్రశాంతతయన్నభావముమాత్రమే అచ్చటనుండును. మరొకవిధముగ చెప్పవలెనన్న ప్రశాంతమునే మరపించుస్థితి (Forgetful State of Calmness)

యచ్చట బలీయముగా నుండును. కాని అది మాత్రమే మనము పొందదగినది కాదు. మన మీ స్థానములో ప్రవేశించి నప్పుడు మన అనుభవశక్తి యెక్కువగా నభివృద్ధిపొందును. ఇప్పు డెవనికి వాడనుభవించుటయే మిగిలియుండును. అక్కడ నుండి బహిర్గతమగునట్టివి సాకార ప్రకాశముగా నుండును. అక్కడ చైతన్యము కలదు. అదృశ్యచైతన్యము మితిమీరి సృష్టిసంకల్పముతో కలిసినప్పుడు ఆ శక్తి అధోముఖముగా విజృంభించును. దానిఫలితమే మన మీ ప్రపంచములో కన్గొను అసంఖ్యాకములైన వైవిధ్యములు. అచట వాయువు వీచదు. ఇది భగవంతుని మిక్కిలి శక్తివంతమైన ప్రాంతము. నీ కర్థము కావలెనన్న భగవంతుని యంత్రాగారము పని చేయునట్లు చేయు ఒకానొక శక్తినిలయము (Powerhouse) అని పిలువవచ్చును. చలన రహితవస్తువులు (అదృశ్య చలనముగా కన్పించుచు) ఎక్కువ శక్తివంతములై కంపనములను ప్రోత్సహించుచు అచ్చట ఉండును. ఈ విషయ మనుభవించవలసినదే కాని వివరించి చెప్పుట చాలకష్టము. ఎంత తెలియనిదైనను, చైతన్యమచ్చట నున్నదన్నపుడు ప్రశాంతత యెట్లుండగలదని ప్రజలు సందేహింపవచ్చును. అచ్చటి ప్రశాంతత పరిశుభ్రపరచినదై యుండునని అది తెలియనిదని సృష్టినిగురించిన యభిప్రాయము ఏవిధముగా నూహాతీతమో, అట్టిదిగానే చెప్పుచున్నాను. అయినను నిది కొంతవర కుపయోగపడును. శూన్యమని చెప్పబడిన ప్రదేశమునకు మన మింకను చేరలేదు. మన మీ స్థితికి నెప్పుడు చేరగలము ?

మన మచ్చటి స్థితితో సమానముగా మారగల్గినప్పుడే అది సాధ్యము. ఈ శూన్యస్థితిని చేరుటకు ప్రథమమనస్సునుండి మనము శక్తిని పొందుదుము. దేవదూతలుకూడ నీ స్థితిని వాంఛింతురు. ఈ స్థితిని ప్రపంచబంధము లన్నింటిని తెగ ద్రెంపుకొన్న జీవన్ముక్తులు మాత్రమే అనుభవించగలరు. దివ్యకాంతికూడ నింక కొద్దిగా మిగిలియున్నను ఇప్పుడదృశ్య మగును. కాని ఎక్కడకి కొద్దిదూరము పోయిన తరువాత మాత్రమే అదికూడ మాయమగును. అసగా నీవు పొందదగు స్థానమును ప్రవేశించుటకు ఏర్పాట్లు చేసికొను చున్నానన్న మాట. దివ్యప్రకాశముయొక్క పరిమితి కొలదిమార్గము వరకే వ్యాపించియుండును. ఆ తరువాత కేవలము ఊహాయే మిగిలియుండును. ముందునకు సాగుము. అదికూడ పోవును. ఇచ్చట భాషకు తావులేదు. మనఃస్థానము దాటబడినది.

కేంద్రస్థానము

మనఃస్థానము దాటగనే కేంద్రస్థానము వచ్చును. అత్యుత్తమమైన విశిష్టజ్ఞానసంపత్తి యీ స్థానములో వచ్చును. సహజమార్గమునకు సంబంధించిన దశాదేశ గ్రంథవ్యాఖ్యానము (The Commentary on Ten Commandments) నందు చెప్పబడినట్లుగా, విలోమసిద్ధాంతము (Theory of Invertendo) మరల వచ్చును. హృదయముయొక్క కుడి భాగములో నే పద్ధతియున్నదో, యీ స్థానములోకూడ కుడిభాగమున అదేపద్ధతి యున్నట్లు తెలిసికొందుము. D_3 అన్నది విశిష్టజ్ఞానమునకు చివరి దశ. అక్కడ నన్నిదశలును నంతమై శూన్యము మిగులును. అది విశిష్టజ్ఞానమునకు నత్యుత్తమస్థితి.



6 వ పటము

ఈ విధమైన విశిష్టజ్ఞానము దేవతావతారములకు నిల్వ చేయబడినది. కొన్ని సమయములం దిట్టి స్థితి ఒకానొక

ప్రత్యేకవ్యక్తికికూడ కలుగజేయబడును. కాని యిట్టిది చాలనరుదుగా ప్రత్యేకపరిస్థితులలో ప్రపంచమును మార్చుటకై వచ్చిన వ్యక్తులకుమాత్రమే చెల్లును. అతనిస్థితి దేవతావతారముల తరువాతిది యగును. ప్రకృతి మార్పుకై చేయునతని విధి నిర్వహణలో మాత్రము సాక్షాత్తు అవతార పురుషుని స్థితినే అనుభవించును.

ప్రకృతిలో మార్పు యిప్పుడు అవసరమై యున్నది. పూర్తిగా "మరమ్మత్తు" చేయబడవలెను. దీనికొరక ప్రత్యేక వ్యక్తి యుద్భవించినాడని నమ్ముడు. అతడు $2\frac{1}{2}$ సంవత్సరములనుండి (ఈ $2\frac{1}{2}$ సం॥ కాలము ఈ పుస్తకము వ్రాయబడిన తేదినుండి లెక్కింపబడినది. ప్రథమ ఆంగ్ల ప్రచురణమునుండి సుమారు 6 సంవత్సరములైనది ఆవిధముగా 1944వ సంవత్సరాంతమునకు వచ్చును. అప్పటినుండి ప్రపంచములో మార్పు తెచ్చుట కతడు కృషిచేయుచున్నాడు.) తన కృషి ప్రారంభించి చేయుచున్నాడు. అతని సూచనలననుసరించి, ప్రపంచ ప్రజానీకముచే సామాన్యముగా నెరుగబడక, ఆధ్యాత్మిక రంగములో ఉత్తమస్థితిని సాధించిన యీనాటి గొప్ప ఋషులు, పనిచేయుచున్నారు. ఇంకను ఎక్కువమంది వ్యక్తులు ముందుగల పని నెరవేర్పబడుటకై తయారు కాబడుచున్నారు. కన్నులుండి చూడగల్గినచో అతనికృషి, దాని ఫలితముచూచి తెలిసికొనవచ్చును. ముందుచేయవలసినపని చాలముఖ్యమైనది. మార్పు తెచ్చుటయే "ఆఖరి" ఫలితము. కొంతకాలము పట్టవచ్చును. కాని ఫలితముతప్పదు. తరువాత

ప్రపంచము తన స్వస్వరూపముతో ప్రకాశించును. దానికై యతడు రంగమును సిద్ధపరచుకొన్న తరువాత నతని యాజ్ఞల ననుసరించి, వివిధ ప్రకృతిశక్తులు అతని సలహాలతో పని చేయుటకు ప్రారంభించు సమయము సమీపములో నేఉన్నది. ఆ ప్రకృతిశక్తులు పనిచేయుట కెదురు చూచుచున్నవి. ప్రకృతియంత్రాంగము సరిగా పనిచేయుస్థితిలో నుండుటకు అట్టివ్యక్తి సూటిగా శక్తిని పొందును. విముక్తజీవులతో సంభాషించగల శక్తిసామర్థ్యములు కల్గి యోగజమైన ఉన్నతస్థితిలోనున్న దివ్యదృష్టిగల్గి, బాగుగ నభివృద్ధిపొందిన ఋషులు, సూటిగా వానితో సంభాషించిగాని, ప్రకృతిని తెలిసికొనిగాని, యీ విషయములను రూఢిపరచుకొన వచ్చును. మిగిలినవారు కాలక్రమముగా ఫలితములను సాకారముగనే తిలకించగలరు.

మరల మన విషయములోనికి వత్తము. ఇప్పుడిచ్చట మన సంస్కారము లన్నియు నంతమొందును. పవిత్రాకారములో మన మిప్పుడు దైవస్థానములో ప్రవేశించితిమి. మన గమ్యస్థానము చేరుకొంటిమి. దానిలోనికి మనకు ప్రవేశము లభ్యమైనది. ఆత్మసాక్షాత్కారమైనది. మనఃస్థానములో పాదుకొన్న జ్ఞానశక్తిని, హృదయస్థానములో వ్యాపించిన జ్ఞానశక్తిని అధికమించితిమి. అంతులేని సంసారచక్రమునుండి ఇపుడు బయటపడితిమి.

ప్రజలు దీనిని "సత్యస్థితి" (Truth) యని పిలువ వచ్చును. మనము చేరిన స్థితి నిజముగా "సత్యస్థితి" కాదు. సత్యస్థితి వెనుక విడిచిపెట్టబడినది. ఇంక మన మెంత మాత్రము నందులో నివసించుటలేదు. సత్యమన్న మాటలో నేదో యొకటి లేనిది యున్నట్లు భాసించుచున్నది. అక్కడ నేమియు లేదు నిజానికి శూన్యముగా వర్ణింపబడిన స్థితినుండి తీసివేయుబడిన పిప్పివంటిది ఈ సత్యము. ఇంకను స్పష్టముగా చెప్పవలెనన్న జ్ఞానరూపములో (Consciousness) కన్పించు "సత్యస్థితి"ని ప్రజలు సామాన్యముగా మెచ్చుకొందురు. జ్ఞానస్థితి మన గమ్యస్థానముకాదు. పిల్లలు ఆడుకొను ఆట వస్తువు మాత్రమే అది. జ్ఞానము ఉండవలసిన నిజస్వరూప ములో నెచ్చటనుండునో, అచ్చటకు మనము చేరవలెను. మందులు తయారుచేయబడు మూలరసము (Mother Tincture) నకై మనము వెదకవలెను. జ్ఞానమును సృష్టి చేయు శక్తికొఱకై మనము వెదకుచున్నాము. దీనినికూడ దాటిన నిజమైన, పవిత్రమైన, సూక్ష్మమైన భగవంతుని పంచనుందుము. ఈ తత్వము సమగ్రముగా, భాషచే వర్ణింప బడలేనంత, ఉన్నతస్థితిలోనున్నది.

శక్తిని (Potentiality) మనము వెదకవలెనన్న, మా కర్థమైనదా? దానికి మూలమేది? ఎచ్చటనుండి వచ్చును? నిజమైన యోగికి విశ్రాంతిస్థలమైన "తమ్" స్థానమునుండి వచ్చును. తమ్ అనగా సత్వరజస్తమో గుణములలో నొకటి

గాదు. సహజమార్గముయొక్క 'దశాదేశగ్రంథ వ్యాఖ్యానము' లో చెప్పబడినస్థితిని తెలియజేయునట్టిది మాత్రమే ! వారి స్థితిగతులనుబట్టి విముక్తజీవులు, ఇప్పుడు వర్ణింపబడిన "తత్స్థితి" యందు ప్రవేశించి పనిచేయుదురు. విముక్త జీవులు జ్ఞానస్థితినిగాక దానిని పొందగలశక్తిని మాత్రమే కల్గియుందురని కొంతమంది తత్వవేత్తలు వెలిబుచ్చు నభిప్రాయము సరికాకపోవుటయేగాక పెడత్రోవకూడ పట్టించును. విముక్తజీవులు జ్ఞానశక్తుల రెంటిని వారి యిష్టప్రకారముపయోగింప వీలుగా నభివృద్ధి చేసికొందు రనుటలో సందేహములేదు. కాని వారా రెంటికి పైస్థానములో నుందురు. అప్పుడు మాత్రమే ముక్తి యనుసరించును. నీలో నభివృద్ధి పొందిన శక్తియున్నయెడల, శూన్యస్థితి భావము నుండి సుదూరముగా నున్నట్టి దేదియో పొందితి వని యర్థము.

తత్వవేత్తలు సామాన్యముగా నితరులను తమ ఆలోచనలవైపునకే లాగికొందురు. కాని అది సరియైన మార్గము కాదని నా కనిపించును. నిజానికి ప్రత్యక్ష స్వానుభవము మాత్రమే తన్నుతాను తెలిసికొనుటకు సహాయపడును. ఇతరమార్గముగాని, పద్ధతిగాని, గ్రంథముగాని, వేదముగాని, యీ విషయములో నుపయోగపడదు. శూన్యములో నొకటియగుట లేక ఐక్యమగుట అనుదానిని, సత్యస్వరూపము తెలిసికొనుటగా చెప్పినచో, సత్యమునకు, దానికి

నెంతదూరమో కదా! సత్యమునకు దాని నిర్వచనమే కలదు. కాని తుదకు మనము చేరవలసినది సమస్తమునకు తరువాతిది మాత్రమే !

కేంద్రస్థానము కనిపెట్టబడక పూర్వము దాదాపు ప్రతివ్యక్తిలోను సత్యము ప్రాముఖ్యము వహించియున్నది. మానవాభివృద్ధి సోపానములలోను, సర్వేసర్వత్ర సత్యమున్నది. ఆధ్యాత్మిక శాస్త్రములో సామాన్యముగా, వస్తుతత్వ నిజస్వరూపము తెల్పుటకు ఈ పద ముపయోగించెదరు. పదార్థమునుండి వేరైన ప్రతిదియు సత్యమనియే పిలువబడును. అనగా పదార్థము అంతమొందగా నేది మిగులునో అది సత్యమని పిలువబడును. కాని యీ రెండును అంతమైనస్థితిని ఏమనిపిలుతువు ? దానిని సత్యమని పిలువగలవా ? లేదు. ఎందువల్లననగా ఎక్కడ పదార్థముగాని స్థూలత్వముగాని అంతమగునో అక్కడ చైతన్యమువచ్చును. ఇంక ముందుకుసాగి, ఆ రెంటినిదాటిన, ఇవి ఏస్థానమునుండి వచ్చినవో ఆ స్థానమును చేరుదువు. వానిని దాటనంతవరకు సత్యముయొక్క పరిధిలోనే ఉంటివన్నమాట. దానిని దాటగనే అదియుపోయి, నిశ్చైతన్యమో, లేక శూన్యమో మిగిలియుండును.

ప్రజలు అహంకారము వెంటబడుచున్నారు. వారు దానికి బలియగుదురు. అది స్థూలశరీరాకారముగా గాని లేక దానికంటె అంత్యస్వరూపములో గాని ప్రత్యక్ష మగు

చున్నది. భగవంతుని తెలిసికొనుటలో నిదియొక ఆటంకము. అది హృదయస్థానములో ప్రారంభమగును. ఈ స్థానము దాటగానే దాని స్థౌల్యబలముతగ్గును. మరొక విధముగా చెప్పవలెనన్న, హృదయస్థానము దాటినవారికి కర్తృత్వభావమువీడి మమకారము తగ్గిపోవును. అప్పుడు మనఃస్థానములో వారు ప్రవేశింతురు. ఈ ప్రాంతములోని అహంకారము చాలసున్నితమైనది. పరిశుభ్రము చేయబడిన అహంకారస్వరూపము. కాని దోష మెప్పటికిని దోషమే. దాని నివాసమైన మనఃస్థానములోనికి వచ్చినప్పుడు దాని శక్తి పెరుగును. ఎందువల్లననగా దానితో వెళ్ళి, కంపనముల రూపములోనున్న చైతన్యమునుండి, శక్తిని బొందుదువు. ఇప్పుడు నీ గమ్యస్థానము ఉండవలసినరీతిగా నున్నచో, దానిని పొందగలదీక్ష దృఢమై స్వచ్ఛముగా నున్నచో, కేంద్రస్థానమునుండి శక్తిని పొందుట ప్రారంభింతువు. ఆ స్థానమే ముందుకుపోదగిన మార్పుచేయును. కేంద్రస్థానములోనికి చొచ్చుకొని పోయినచో నదియైక్యమైనట్లు తోచును. ఆ స్థానములో నీ శరీరమును విడుచువరకు నది ప్రాబల్యము వహించియుండును. అక్కడ ఆలోచన యుండదు. ఒక విధముగా నీవు నగ్నముగా నుందువు. అందుచే నహంకారము కూడ నగ్నముగనే కన్పట్టును. అది తుదకు విముక్తజీవులతో నైక్యమగును. అప్పుడది దాదాపు నశించినదనియే చెప్పవచ్చును.

వివిధ రంగములలోని అహంకార స్థితుల నిర్ణయించుట ప్రజలకు తెలియజేయుటకై యీ విషయమింకను కొంత చెప్పుట అస్థానము కాదని తలంతును. అహంకారమను భావము శరీరమునుండి పుట్టును. దీని ప్రభావముతో నీవేపని చేసినను స్థూలస్వభావముకలిగి, నీవే (శరీరమే)చేయుచుంటివని తలంతువు. ఇది అహంకారము యొక్క మొతకదశ. ఈ దశలో మనుష్యుని దృష్టి శరీరముపై నుండును. చూచునది చేయునది శరీరముగనే భావించి దానినిమించి దూరము పోలేడు. భౌతిక శరీరముతప్ప ఏ యితరాభిప్రాయము సతని కుండదు. ఇది ప్రపంచములోని సామాన్య మానవుల స్థితి.

ముందుకు పోయినకొలది, లోకవ్యవహారముల నడపునది నీ శరీరముకంటె నన్యవస్తువేదియో నీలో కలదని తెలిసికొనగలవు. ఇది అహంకారముయొక్క రెండవస్థితి. ఇక్కడ వ్యక్తిదృష్టి భౌతిక శరీరమునుండి అంతర్గతముగా మరలును. వివిధమనుష్యులు వారివారి ఆలోచనలు విశ్వాసములను బట్టి వివిధములుగ భావింతురు. కొంతమంది ఆత్మయే అన్ని పనులు చేయుచున్నట్లును, శరీరము కార్మికుని చేతులలో పనిముట్టువలె మాత్రమేఉన్నట్లు భావించెదరు. కార్మికుడే నిజముగా పనిచేయువాడు. పనిముట్లు వానికి సహాయపడునంత మాత్రమే ! అట్లే మన శరీరములోకూడ ఆత్మయే నిజముగా పనిచేయుచున్నది. శరీరముకాదు. కొంతమంది వారి కాదర్శమైన మనస్సో, దైవమో, గురువో, నిజముగా పనిచేయించు

వారిని తలంతురు. ఇక్కడ భౌతిక శరీరము పనిచేయుచున్న దన్న యభిప్రాయమే మరవబడును. ఇంకను ముందునకు పొమ్ము! ఏ పనిచేసినను, అది పైన సంగ్రహింపబడినట్లు, శరీరముచేతగాని, లేక శరీరమందలి మరియే యితరముచేత గాని చేయబడనట్లుగా తెలిసికొందువు. ఇప్పుడు సరియైన మార్గమునకువచ్చి, పనిచేయు కర్తను గురించి ఆలోచింపక పని తనంతట నదే జరుగుచున్నట్లు తెలిసికొందువు. కర్త శరీరము గాదు. మనస్సునుకాదు. లేక మరియే యితరమును కాదు. ఏదో మార్గమున పని దానంతట నదే జరుగుచున్నది. ఈ స్థితిలో నెట్లు జరుగుచున్నది? ఎవరివలన? దేనిగుండా? అను ప్రశ్నలు మనస్సులో మెదలవు.

ఇంకను ముందుకు పొమ్ము. ఒక పనిచేయుటకు ముందుగాని, తరువాతగాని, యేమి జరుగునది తెలియక, ప్రకృతి యవసరము ననుసరించి ఏది యెప్పుడెట్లు జరుగవలెనో అది జరుగుచుండునని మాత్రమే తెలిసికొందువు. ఈ విషయము ఈ క్రింది యుదాహరణమువలన చక్కగా నర్థమగును. ఒక మనుష్యుడు నిద్రించుచున్నాడు. నిద్రలో నతనిని దోమలు, చీమలు కుట్టును. లేక శరీరముపై కండూతి కల్గును. వెంటనే అతని హస్తముచ్చటికి పోయి అవసరానుగుణముగ పని నెరవేర్చును. అతడు మాత్రము నిద్రావస్థలోనే ఉండును. ఇప్పుడతనికి ముందుగాని అప్పుడుగాని తరువాతగాని జరిగిన విషయము గుర్తుండదు. మేల్కాంచిన తరువాత

దానిగురించి యేమియు జ్ఞాపకముకూడ నుండదు. ఈ మేల్కాంచియు నిద్రించువానిస్థితిని పొందునపుడు అట్లే కొనసాగింతుము. అవసరానుగుణముగ పనిచేయుము. పనిని గురించిగాని దాని కర్తను గురించిగాని ఆలోచింపకుము. అప్పుడా పనులయొక్క సంస్కారములు నీకంటవు. దీనికి కొలది దూరములో నది యొక్క గుర్తుగా మారును.

ఇవి అహంకారముయొక్క వివిధావస్థలు. కేంద్రస్థానములో ప్రవేశించునపుడు దాదాపు నశించును. నేను చెప్పిన ఐక్యమో, విముక్తజీవుల ఐక్యమో, ఇంకను కూడ మిగిలియే యుండును. సర్వము నశించు మహాప్రళయమున మాత్రమే అది అదృశ్యమగును. అప్పటికిని శూన్యమని పిలువబడునట్టిది మిగులును. విముక్తజీవుల గుర్తులుగాని, మిగిలిన చరాచర ప్రపంచము గుర్తుగాని లేక సమస్తము ఏకీభవించి, వ్యక్తిగత చిహ్నములు బాయును. ఇదియు నొక గుర్తుగా నిలబడి సమయమురాగానే మరల క్రొత్తగా సృష్టి కార్యక్రమముసాగించును.

అచ్చటికి చేరినవారు వారికీయబడిన సూచనల ననుసరించి ప్రకృతిని క్రమపరచుచుందురు. సూచనలు "సర్వాధారకు"ని (Absolute Base) యొద్దనుండి వచ్చును. ఆ సర్వాధారకుని యొద్దనుండి సూచనలు ఎట్లువచ్చునది తెల్పవచ్చును. కాని అపార్థము చేసుకొనుట కవకాశముండును. గాన అట్టి యనుభవమును పొందువరకు నేను దానిని

చెప్పును. ప్రత్యేక శక్తులతని కొసగబడును. వానితో నతడు పనిచేయ ప్రారంభించును. భగవత్కృపియొక్క స్పర్శ యతనికి తగులును. అతడు తగినట్లుగా దీనియందు శ్రద్ధవహించును. భగవంతుని ప్రతి ఆజ్ఞయు నతనిగుండా పోవును. ప్రకృతిలో ప్రతి విషయము గ్రహించి చేపట్టగలడు. ప్రతి విషయము స్పష్టముగా నతని కంటికగుపించును. ఐక్యము ప్రాముఖ్యము వహించును. బహిరంతరముల సర్వేసర్వత్ర దానినే అనుభవించును. ఒక రాతిని, మనుష్యుని, లేక ఒక మొక్కను అవి యున్న స్థూలరూపములలో గ్రహింపడు. పరిమితు లిచ్చట నంతమొందును. ఇది తుది గమ్యస్థానము. జీవిత సమస్య పూర్తిగా పరిష్కరింపబడినది. ప్రార్థనలు, పూజలు నిచ్చట నవసరములేదు. ప్రకృతికి సంబంధించిన వివిధశక్తులు అతని యాజ్ఞకు లోబడియుండును. వానితో నతడు పనిచేయించును. ఆ శక్తులతనికి విధేయముగ నుండును. ఒకేకాలములో నట్టి వ్యక్తి ప్రపంచమంతటిలో నొక్కడు మాత్రమే యుండును. మహాప్రళయ సమయము వచ్చినపుడు, ఆ సమయములో నున్న అట్టివ్యక్తి సృష్టిని లయముచేయుటకు ప్రత్యేకముగా నియమింపబడిన విముక్తజీవితో కలిసి పనిచేయును. పైన చెప్పిన విముక్తజీవుడు మిగిలినవారికంటె కేంద్రమునకు చాల దగ్గర నున్నవాడై యుండును. విముక్తజీవు లవతరించు స్థలము 6 వ పటములో చూపబడినది. కేంద్రప్రాంతములో వారీదులాడుదురు - అది అపరిమిత సువిశాల వ్యాపితము —

అనంతము. పైనచెప్పిన మృత్యాకారములో మహాప్రళయము వచ్చునసమయమునమాత్రమే విముక్తజీవులు వ్యక్తిత్వములు కోల్పోవుదురు.



౬ వ పటము

కేంద్రముగు 'C' అను గుర్తునకు చుట్టునుగల ప్రదేశము విముక్తజీవులుచేరి యాడులాడు సరియైనస్థలము. ఇది యెంతో విశాలమైనది. ఆది కాలమున ప్రపంచోద్భవ సమయమున మొట్టమొదటి ఋషి అందీదులాడుచు, నిప్పటికిని దానిమధ్య భాగమును చేరుకొనలేదు. నేను చెప్పిన యీ విషయమును ఉత్తమ దివ్యదృష్టి గలవారు, అనగా కేంద్రస్థానములో ప్రవేశించినవారి కుండదగుస్థితి కలవారు పరిచూచు కొనవచ్చును.

ఈ స్థానములో శూన్యమని చెప్పబడినస్థితి ఒకానొక విధముగా శక్తిరహితమనుభావము కలుగజేయును. దగ్గరలో నదృశ్యచలనములు నున్నప్పటికి, కేంద్రములో మాత్రము నెట్టి చైతన్యము నుండదు. నిశ్చలతను, మూకీభావమును అది స్ఫురింపజేయును. దానినింకను వివరించిన ప్రజలు కంగారు పడెదరు. దానిలో నది యనంతమే. ఎవరేని ఏ మాత్రము ముందుకు పోయినను అద్భుతాశ్చర్య సముద్ర

ములో మున్గిపోవుదును. అత్యుత్తమానుభవమునకు మాత్రమే
అది సంబంధించినది. ఊహాయు, వర్ణనలు పూర్తిగా నిచ్చట
నశించును. ఎవరేని ఉన్నతస్థానము లలంకరించి యిట్టి సేవ
చేయుట కవకాశమిచ్చిన నేను చాల సంతోషింతును. ఇప్పుడు
భగవంతుడు సర్వశక్తిమంతుడని సామాన్యముగా వర్ణింప
బడినాడు. అతనిని సర్వశక్తిమంతుడని యెందువల్ల పిలుతు
మనగా, మనలోగల శక్తి ఆ పెద్ద శక్తిలో నొకభాగమని
మనము తలంతుము. మనలో కన్పించుశక్తి, ఆ పెద్దశక్తి
పనిచేయుటవల్ల నేర్పడినదియే! విద్యుత్తు "డైనమో"
ఉదాహరణమును పరిశీలించిన యీ విషయము బాగుగా నర్థ
మగును. ఇది ఒక ప్రత్యేకపద్ధతిలో సూదంటురాళ్ళమర్ప
బడిన ఒక యంత్రము. ఇప్పుడీ "డైనమో"లో స్వశక్తి
ఎంతమాత్రము లేదు. కాని అది తిరిగినప్పుడు, ఒక విధమగు
విద్యుద్రంగము సృష్టింపబడును. ఆ రంగమునుండి శక్తివేగ
ముగ నుద్భవించును. ఆ రంగమున అక్కడక్కడ బంధింప
బడిన చివరిభాగములు (Terminals) ఆ శక్తిని గ్రహించును.
ఆ చివరిభాగములకు, "డైనమో" సూదంటురాళ్ళకు నెట్టి
సంబంధస్పర్శలు లేకున్నను, వానినుండి విద్యుత్తు ప్రవహింప
నారంభించును. అట్లే కేంద్రము దగ్గర ప్రాంతములోగల
అదృశ్యచలనములు ఒక విధమగు శక్తిరంగమును సృష్టిం
చును. దాని నీవు కేంద్రస్థానమని పిలువవచ్చును. కాని
యదిమాత్రము నిశ్శబ్దనిశ్చలముగా నుండును. కేంద్రస్థానము

నుండి సరియైన వాహకములద్వారా వివిధ ప్రకృతిశక్తుల ఆకారములలో మాత్రమే అది బహిర్గతమగును.

శూన్యస్థితియన్న నీ కర్థమైనదా ? ఇది గొప్ప తత్వము. వివరించుచున్నాను ప్రజలు దీనిని మొదటలో గ్రహింపవచ్చును లేక గ్రహింపలేక పోవచ్చును. కాని కాల క్రమేణా అది యట్టిదని వారు తప్పక తెలిసికొందురు. వారు భగవచ్చేష్టలు చిత్రవిచిత్రములుగా నుండునని చెప్పుదురు. ఎందువల్లననగా తెరవెనుక రహస్యము వారికి తెలియకుండ దాచబడినది. అసలు భగవంతుని స్వరూపము, కేంద్రము దగ్గరచేరి ఆ కెరటములలో నీదులాడుచున్నవారికి మాత్రమే కన్పించును. ఇది నా ప్రకృతి పరిశీలనమనియు, యదార్థానుభవ మనియు నమ్ముడు. నా శరీరమందలి ప్రత్యణువుపై నా గురువర్యులు కురిపించు నాశీర్వచన ఫలితములవల్లను, రాజయోగము పూర్తిగా నభ్యసించుటవల్లను ఈ స్థితి నాకు కల్గినది.

వృత్తాకారములో నంతమగుచున్న ఈ కేంద్రస్థానమున కంతకును కేంద్రమునుండియే ప్రకాశము వచ్చుచున్న దని చెప్పిన ప్రజలాశ్చర్యపడ వచ్చును. దానిని ప్రకాశ మని చెప్పుటయు సరికాదు. ప్రకాశమన్నది దానికంటె మిక్కిలి బరువైనదై, వెనుక దూరముగా వదలివేయబడిన విషయము. కాని యర్థమగుటకు (వేరుమార్గము లేదుగాన) మాత్రమే అది ప్రకాశమని చెప్పబడినది. కేంద్రస్థానములో

నున్న దంతయు సహజమై, పవిత్రమైనదై యున్నది. దానిలో నేమియును అన్యపదార్థము కలియలేదు. ఇప్పుడు దీనిలో ప్రవేశించుటకు, పైన వృత్తాకారముగా చెప్పబడిన దానిని దాటవలయును. దానిలో ప్రవేశించుమార్గము సుగమము కావలయునన్న అది గురుశక్తిమూలముననే జరుగును. అక్కడ (అనగా కేంద్రస్థానము) నర్థమగుటకు మాత్రమే ప్రకాశమని పిలువబడిన శక్తివంతమైన వస్తువు అంతమగును. అక్కడ చేరుటకు చివర బలవన్నిరోధక మొకటి గలదు. దానిని దాటింపగల సమర్థుడైన గురువుచేత మనఃస్థానమునుండి, ప్రేరేపింపబడిన శక్తి బలమువల్ల మాత్రమే అది దాటుట సాధ్యమగును

6 వ పటములో 'C' అని గుర్తింపబడిన ప్రదేశము కేంద్రము. దానిని భగవంతుడనియో! మరేమనియో పిలువుము. అది ముఖ్యమైనస్థానము. ఈ స్థానము పూర్తిగా నిశ్చలమైనది. అచ్చట శక్తియు నుండదు. మరి యట్టి దేదియు నుండదు. దానికాసన్నముగ నంతర్గతమైయున్న చలనమువలన శక్తి ఉద్భవించి ముందునకు సాగును. కేంద్రములో అంతర్గతచైతన్యము (Latent motion) మాత్రమే ఉండును. ఈ స్థలవర్ణము, నిర్వర్ణముయొక్క అసమగ్ర ప్రతిబింబ (Faint reflection of colourlessness) మని చెప్పవచ్చును. అది కేంద్ర ప్రాంతమున కంతటికిని, ప్రకాశమని పైన చెప్పబడిన నీడ

వంటి యాకారమును ప్రసరింప జేయుచున్నది. ఆ ప్రాంత మందలి నీడవంటి యాకారము దీనివల్ల కల్గుచున్నది. విముక్తజీవులు ఈదులాడు స్థానమది. అక్కడకు మన జీవిత కాలములోనే, సశరీరముగనే చేరి, విముక్తజీవులవలె నీదు లాడ వచ్చును. ఇది నా గురువుగారైన, ఉత్తరప్రదేశ్ లోని ఫతేఘర్ కు చెందిన సమర్థగురు శ్రీ మహాత్మారామచంద్రజీ గారు కనిపెట్టిన అత్యద్భుతవిషయము. దీని నభ్యాసముచేయు టకు దానిలో ప్రవేశించుటకు, వీలు వారు కల్పించిరి. ఆధ్యాత్మిక చరిత్రలో నింతవరకు అంతర్దృష్టి ప్రసరించినంత మేరలో నిట్టి విషయము ఎప్పుడును కనిపెట్టబడలేదు. ఈ స్థితిని మన మభివృద్ధి పరచగల్గినచో, ఈ శరీరము విడిచిపెట్టక పూర్వమే, అచ్చట ప్రవేశింతుము. శరీరము విడిచిన యనంత రమును, అచ్చట నీదుట కొనసాగుచునే ఉండును. ఆ సమ యములో పూర్తి శూన్యములో (Utter Nothingness) నీదులాడు చుందుము.

అంతర్గత చైతన్యము శక్తినుత్పాదనము చేయును. అది బహిర్గతమై ఒక పదార్థమును సృష్టించును. అది యర్థ మగుటకై చేపగుడ్లవలె నుండునని చెప్పవచ్చును. అదృశ్యా చలనము లుత్పత్తిచేసిన సమీకృత శక్తిసంపత్తి ఆ గ్రుడ్లవంటి వానిలో నుండును. ఇప్పుడే మూడును - (కేంద్రము, అంత ర్గత చైతన్యము – గ్రుడ్లవంటివి) ఒకదాని కొకటి విడిగా గుర్తింపలేనంత సన్నిహిత సంబంధము కల్గియున్నవి. ఈ

మూడును పై కొకటిగనే కన్పించును. ఆ స్థలవర్ణము సంధ్యాసమయమందలి బూడిదవర్ణము కల్గియుండును. సరిగా చెప్పవలెనన్న ఆ రంగుయొక్క అసమగ్ర ప్రతిబింబమని చెప్పవచ్చును. అంతకంటె దృశ్యమానమైన సంధ్యాసమయమందలి బూడిదవర్ణ మేర్పడుటలో గల సారమేదికలదో దానివర్ణమని చెప్పిన మిక్కిలి తగియుండును.

ప్రస్తుత విషయమునకు వత్తుము. ఒక్కొక్క కణము (చిన్న గుడ్డువంటిదని చెప్పబడిన) ఒక్కొక్క ప్రపంచమునకు యజమాని. అది దాని యునికికి కారణమై దానిని వశమందుంచుకొనును. కేంద్రముచుట్టు నెన్ని కణములు (Cells) (గుడ్లువంటివి) కలవో అన్ని ప్రపంచములు గలవు. ఆ కణశక్తిని భేదించి, దానిని ఒక యోగి యుపయోగించినచో ప్రజలు అణ్వస్త్రము (Atom bomb) మాట మరచి పోవుదురు. నాశనము కలుగజేయుటకు అట్టి శక్తి విభేదనము గావించి దానినెవ్వడైన నుపయోగించగల సామర్థ్యము ఒక్క అర్జునునకే ఉండెను. కాని ఆనాటి యుద్ధధర్మముల ననుసరించి ఉపసంహారములేని ఆయుధము నుపయోగించకూడదు. అందుచే నర్జునుడు దాని నుపయోగించలేదు. కురుక్షేత్ర సంగ్రామము సంభవింపనున్న సమయములో సమాలోచనము చేయు సమయమున భీష్మపితామహుడు ఈ విషయము దుర్యోధనునకు తెలిపెను.

ప్రస్తుతకాలములో అణుశక్తిని భేదించుట యన్నది యింతకుముందు ప్రపంచమునకు పూర్తిగా తెలియని క్రొత్త విషయముకాదు. ఇంతకంటె పూర్వకాలమునకు సంబంధించిన విషయము నాకు తెలిసినది. రామాయణ కాలములో (రావణాసురునికోట దహించుటకు) లంకాదహనమునకు సింహళప్రాంతమందలి సముద్రజలమున కన్గొన్న ఒకానొక వాయుశక్తిని హనుమంతుడు తన ఆత్మప్రభావమున నుపయోగించెను. అది యింకను నక్కడనున్నదో లేదో నవయుగ శాస్త్రజ్ఞులు ప్రయత్నించి చూడగలరు. పాశ్చాత్యులు మహాయంత్ర సహాయమువల్ల చేయుపనిని హనుమంతుడు తన ఆత్మశక్తిచేతనే యొనర్చెను.

ఇప్పుడు ప్రజలు కేంద్రప్రాంతమందలి కణములలో కన్పించుశక్తి, కేంద్రములో భాగమేయనియు నందుచే కేంద్రము ఒక గూడువంటిదనియు అభ్యంతరము తెల్పి వాదింప వచ్చును. కాని వారొకవిషయము గుర్తుంచుకొనవలయును. స్థూలాకారములో నర్థమగుటకు మాత్రమే అట్లు వర్ణించి చెప్పబడినది. అచ్చట నిజముగా గ్రుడ్లవంటివి కేంద్రముచుట్టు కలవు. పూర్తిగా నొక నిర్దిష్టాజ్ఞ ననుసరించి పనిచేయు నొకానొక శక్తియని పిలువవచ్చును. అది పైవిధముగ మాత్రమే వివరింపబడవచ్చును. సూదంటుఱాళ్ళ ధృవరంగములను (**Field of a magnetic pole**) ఉదాహరణముగా తీసికొనిన మీకిది బాగుగా నర్థముకావచ్చును.

మాగ్నటిక్, (సూదంటు) రంగముగాని, దాని శక్తినిగాని, సూచనలుగాని, పనిచేయు బిందువులుగాని గుర్తింపవలెనన్న ఒక కాగితముగాని, ఒక గాజుపలకగాని ఉంచి దానిపై నినుపరజను (Iron filings) ఉంచుము. ఆ పలక క్రింద సూదంటురాయి నుంచుము. ఆ పలకను వేలుతో తట్టిన యినుపరజను ఒక ప్రత్యేకపద్ధతిలో కుదురుకొనును. వానిని కలిపి మరల నట్లే తట్టినచో అదేవిధముగ కుదురుకొనును. దానినిబట్టి సూదంటురాయి ధృవములశక్తి ఎచ్చట పని చేయుచున్నది మనము గ్రహింపగలము. కాని ఆ యినుపరజను కుదురుకొనిన ప్రదేశము అసలుశక్తిగల రంగము కాదు. ఆ శక్తి రంగమును గ్రహించుటకై మాత్రమే అవి యుపయోగపడును. అట్లే కేంద్రాధికారములో కేంద్రము చుట్టుగల శక్తి పనిచేయు చుండుటను తెలియజేయుటకై చేపగ్రుడ్లు ఉదాహరణమాత్రముగా తెలియజేయబడినవి. ఆ విధముగ, తత్ఫలితముగ సూర్యగోళ పద్ధతియును, ప్రపంచములోని సమస్తమును పూర్తియైనది. కాని దాని యంతటికది ఒక ప్రత్యేకవిషయము. ఆ విషయము నిచ్చట నేను చర్చింపబోవుటలేదు. సమయమునుబట్టి మరొకచోట వివరింతును. మిగిలిన వానికంటె నొక (Cell) కణము పెద్దదై ప్రకాశవంతమై యున్నది. దానిని గురుకణమని (Master Cell) పిలువవచ్చును. అది సరిగా మనము నివసించు ప్రపంచముతో సూటిగా కలిసి ఆధిపత్యమువహించి యున్నది.

అందుచేతనే మనలోకములోనున్న వ్యక్తులవంటివారు మిగిలిన లోకములలో కన్పించనే కన్పించరు. మనము (మన ప్రపంచము) గురుకణముతో సంబంధించి యుంటిమి. అందుచే నచ్చట నేశక్తికలదో ఆ శక్తినే మనమును కల్గియుంటిమి.

సృష్టినిగురించిన నిజస్థితినిగూడ నేను తెలియజేయ వచ్చును. సృష్టి రూపుదాల్చకపూర్వము కేంద్రముచుట్టును అంతర్గత చైతన్యముకలదు. దానిలోను ఆసన్న పరిసరములందును సృష్టిసంకల్పము (Kshoba) కల్గినది. దీని నీ కర్థమైనట్లు చైతన్యమనియో, కంపనమనియో, శక్తియనియో మరేమనియో పిలువుము. అది సృష్టికి, దానికవసరమైన ప్రతిదానికి ప్రధాన కారణము. సృష్టిసమయము రాగానే అంతర్గత చైతన్యమందణగియున్న లేక నిద్రించుచున్న భావము పరిపక్వమై, సర్వచైతన్యము మథింపబడి ఒకానొక శక్తి ఉద్భవించి ముందుకు దూసికొనివచ్చెను. ఆ కుదుపులు నేను పైన చెప్పిన కణములుగా (గుడ్లవంటివిగా) రూపొంది శక్తిని సమీకరించుకొన్నవి. మొదటి కుదుపులో గురు కణము ఏర్పడినది. అందుచేనది, అన్నిశక్తుల సమీకరణ విజృంభణముగను పెద్దదిగను, మిగిలినవానికంటె ప్రకాశవంతముగను ఉండుట సంభవించినది. మిగిలిన కణములు అచ్చటినుండి ప్రసరించిన సమీకరణ శక్తిచే కల్గినవగుటచే దానియంత శక్తిమంతము ప్రకాశవంతముగా ఉండలేక పోయినవి. ఇది చిచ్చుబుడ్డి యుదాహరణముతో మీకు స్పష్టముగా తెలియును. ముఖ్యప్రవాహము సూటిగా మిక్కిలి

వేగముగా బయటికి వచ్చును. మిగిలిన అగ్నికణములు, ఆ వేగమును శక్తిని కలిగియుండవు. కాని వానినన్నిటిని కలిపి చూచినపుడే అగ్నివృక్షమో లేక అగ్నికణముల ప్రవాహమో ఏర్పడును.

కేంద్రాధఃస్థానము జీవితమునకు సారములేక ఆధారము నైనట్లే తక్కుంగల చిన్నచిన్న కణములన్నియు, ఒక పెద్దదానిలో చుట్టబడి, పెద్దకణముతో సంబంధముకలిగి యున్నవి. ఆ పెద్దకణమే గురుకణమని పిలువబడుచు వీని యన్నింటికి సారభూతమై యున్నది. అది ఒక సముద్రపు పెద్ద నీటిబొట్టు వంటిది. ఆ సముద్రపు నురుగు, చుట్టును ప్రసరించుచుండును. మరొక విధముగ చెప్పవలెనన్న దీనితో బంధింపబడిన ప్రపంచముల కిది శక్తినిలయము (Power house). గురుకణమున కూడ నట్టి కెరటమేకలదు. దానిశక్తి మిగిలిన కణములకుకూడ వర్తించును. ప్రథమ చలనమునే కలిగిన మీగడవంటిదది. గొప్పవ్యక్తులెప్పుడును ప్రపంచములోనుండుట మనకు విదితమే ! ఈ ప్రపంచములో పుట్టిన ఋషులు, సర్వాధారకుని వద్దనుండి కేంద్రస్థానము లోని కంపనముల రూపములోవచ్చు సూచనల ననుసరించి మిగిలిన ప్రపంచములనుగూడ క్రమపఱచు చుందురు.

మీకు నిజము చెప్పవలెనన్న, ప్రపంచములో మార్పు తెచ్చుట కిప్పు డుద్భవించినవ్యక్తి ప్రపంచమంతటికి నొక్కడే గలడు. అతని కిష్టమైనచో నే సమయములో

నైనను సూర్యునిలోను, చంద్రునిలోను, ఆధ్యాత్మికాకార ములో (Astral form) కన్పట్టగలడు. ఆ వ్యక్తి మనదే గాక యితర ప్రపంచములపనికూడ చేపట్టును. మీరు మీ దృష్టినభివృద్ధి పరచుకొన్నచో, భౌతికముగ నతడొక్కచోటనే ఉన్నప్పటికి, భగవత్సామ్రాజ్యమందెల్లెడ నతడు వ్యాపించి యున్నట్లు గ్రహించగలరు. ప్రజలు దీనిని ఆలంకారికముగను ఊహానాటకముగను తీసికొనవచ్చును. కాని వారి యభి ప్రాయములతో మేమెంతమాత్రము నేకీభవింపము. అతడు ప్రకృతిపాత్రను పూర్తిగా నభినయించు చున్నాడు.

"భగవంతుడు మానవుని తన ఆ కా ర ము లో నే సృష్టించెనని సామాన్యముగా విశ్వసించబడుచున్నది. ఈ విషయములో ప్రపంచములో అన్ని మతములు, తత్వ ములు, శాస్త్రములు ఏకాభిప్రాయమునే కల్గియున్నవి. అనగా చేతులు, కాళ్ళు మొదలగు నవయవములతోను, చర్మ మాంసాస్థులతోను కల్గిన మానవశరీరమువంటి భౌతిక శరీరమే భగవంతునికి నున్నదని కాదు. దాని సరియైనఅర్థము, మనుష్యునిలోగల వివిధములైన శక్తులు ప్రకృతిలో కన్పించు క్రమములో నున్నవనియే. ఒక కవి యిట్లు చెప్పినాడు.

"యహ్ జో సూరత్ హై తేరీ
సూరత్-ఇ-జనాన్ హై యహీ!
యహీ నక్షా హై యహీ రంగ్
హై సమాన్ హై యహీ!

"ఆ ప్రేమమూర్తి ఆకారమే నీ ఆకారము. దాని యాకృతి, రంగు, సర్వము నీవంటిదే!"

ఇప్పుడు మానవశరీరములో నీనిస్థితి మీకు చెప్పెదను. నాచే వివరింపబడిన కేంద్రము మనుష్యుని (Occipital Prominence) అని పిలువబడు పుర్రె వెనుకభాగమున, 5 వ పటములో చూపబడినట్లు కలదు. అది భగవంతునితో మాత్రమే సంబంధము కల్గియున్నది. జీవితసారమది. శరీరమును కాపాడుటకు ముఖ్యావసరమగు శక్తులన్నియు దానికి కలవు. అది వెంట్రుకకంటె సన్నమైన ఒక గుజ్జువంటి పదార్థము. దానిరంగు, పైనచెప్పబడినట్లు, సంధ్యాసమయమందలి బూడిదరంగుగాని, లేక దాని అసమగ్ర ప్రతిబింబముగాగాని యుండును. కేంద్రముదగ్గర పైన వర్ణించిన కణములు ఈ స్థానముదగ్గరకూడ భౌతికరూపములో మనకు సరిగా కన్పట్టును. అవియన్నియు కేంద్రముదగ్గరి గురుకణములతో సంబంధము కల్గియున్నవి. మాటలతో చెప్పుట సాధ్యముకాక అనుభవపూర్వకముగా మాత్రమే తెలియదగు నీవిషయము మీ కర్థమగునట్లు చెప్పగలిగితినో లేదో నాకు సందేహముగా నున్నది. వివరించుటకు సాధ్యమైనంతవరకు దానిని చెప్పితిని. ఇదియంతయు నా అనుభవము లేక ప్రకృతి పరిశీలనము. నా గురువుగారు నన్ను తయారుచేసి, దయతో నా కీ దివ్యదృష్టి నొసంగినారు. దానిఫలితమేయిది.

ఇప్పుడు మనము ముఖ్యవిషయమును గురించి చెప్పుట పూర్తిచేసితిమి గాన మానవశరీరములో కేంద్రమున కథో

భాగమునగల మరియొకస్థానమును తీసికొందము. అది కేంద్రముయొక్క ముతకరూపము. అది ప్రతిక్రియా స్వభావముకలది. దానిని నేను విధ్వంసకాక్షి (Destructive Eye) అని పిలుతురు. దానిని తెరచినచో సర్వప్రపంచము క్షీణించుటయో, సర్వనాశనము అగుటయో తటస్థించును. మన ముఖ్యవిషయమున కది సంబంధించి యుండకపోవుటచే దాని నిచ్చట చెప్పుటలేదు. దానిని చెప్పుటకు నా కనుజ్ఞయు లేదు. ఈ సందర్భములో సంక్షేపముగానైన, సర్వమును వివరించితిని. విషయపరిపూర్ణతకు ఈ విషయమునుకూడ కొంత వివరించెదను.

ఈ విధ్వంసకాక్షి కృష్ణునిచే మహాభారత యుద్ధసమయములో నాశనము కావలసినంతమేరకు 18 దినములు తెరచియుంచబడెను. అది మరియొకతడవ తెరువబడును. కృష్ణభగవానుడు మార్పుచేయుటకు వచ్చెను. ఆ సమయమందలి ప్రపంచ పరిస్థితులవలన వాతావరణము విషపూరితమగుట చూచినాడు. తుదకు మహాభారతపద్ధతిని యోజించినాడు. ఆఖరి సన్నివేశము వచ్చుటకుముందు 24 సంవత్సరములనుండి ఆ విషపూరిత వాతావరణమును తన ఆత్మశక్తిచే భంజించుచు వచ్చినాడు. మహాభారతయుద్ధ సమయము రాగానే యుద్ధవీరులు రణరంగమున నిలబడగానే ఆ ప్రదేశమున విధ్వంసకాక్షిని తెరచియుంచినాడు. ఆ నాడున్నంత విపరీతముగా లేకపోయినను ప్రపంచములో నట్టి చిహ్నములు

మరల కన్పించుచున్నవి. అంధకారము వ్యాపించుచున్నది. వాతావరణములో విషపూరిత పరిస్థితు లేర్పడుచున్నవి. ప్రపంచము మార్పు గోరుచున్నది. ప్రకృతిమాతచే నట్టిపని ఒకానొకవ్యక్తికి కీ బడినది.

రాజయోగప్రభావము చూపితిని. మన భవిష్యత్తు నల్లగల వస్తువది యొక్కటియే! అది స్వయంసంపూర్ణమైనది. అభ్యాసానుభవములు మాత్రమే దానిని తెలియజేయును. నన్ను గ్రుడ్డిగా నమ్ముమని నేను చెప్పను. కాని దాని నిప్పటి నుండి శ్రద్ధగా అభ్యాసముచేసి అనుభవముద్వారా తెలిసి కొనుమని ప్రార్థించుచున్నాను. రాజయోగాభ్యాసమునకు ఇంకను యితరపద్ధతులుకూడ గలవు. కాని యీ పద్ధతి (ఈ పుస్తకములో చెప్పబడినది) ఎక్కువ తగినట్టిదని నమ్మెదు. ఈ శాస్త్రములో నిపుణుని వెదకికొనుమని నా హృదయ పూర్వకముగా పాఠకులకు సలహానిచ్చుచున్నాను. అట్టి గురువును కన్గొనుట చాలకష్టము. కాని అట్టివారు ప్రపంచములో కలరని చెప్పుటలో సందేహము లేదు.

వారిని కన్గొనుట కొక సులభపద్ధతి చెప్పెదును. సన్యాసిగాని, గృహస్థుగాని కానిండు, ఆయనప్రక్కనకూర్చున్నప్పుడు, ఆత్మస్వభావమైన ప్రశాంతత ప్రాముఖ్యమును వహించి, ఆ సమయములో నీవు నిశ్చింతగనుండుదువు. అతనితో నున్నంతకాలము భగవంతునితో సంబంధము కల్గియుందువు. ఫలితము దానియంతటనదే జరుగును. అనగా సతతము తనకై తానేమియు కృషిచేయకపోయినను ఫలితము

సంభవించును. కాబట్టి అట్టివ్యక్తిని మీరు నిజముగా వెదక దలచు కొన్నట్లయిన, మీరు చేయవలసినదెల్ల, మీ హృదయమును చూచుకొనుడు. మీ మనఃస్థితిని మీరు పరిశీలించుకొనుడు. మిగిలినచోట్లకంటె మనస్సు ప్రశాంతత వహించును. అంతవరకు మీ మనస్సును వేధించు పెక్కు భావములు అతనితో నున్నంతకాలము మిమ్ము విడిచిపెట్టును. కాని ఒక్క విషయము మాత్రము గుర్తుంచుకొనవలయును. మనస్సు నేవిధముగను బాధింపరాదు దాని కెట్టిభారమును కలుగరాదు. ఎందువల్లననగా ఈ స్థితి (వేధించుభావములు రాకుండ, మనస్సును నిశ్చలస్థితికి తెచ్చుట) (వశీకరణము) "మెస్మరిజమ్, హిప్నాటిజమ్" వంటి క్షుద్రశాస్త్రములలో ప్రవీణులైన వారిచేగూడ తీసికొని రాబడవచ్చును. కాని రెంటికి భేదమేమన్న రెండవదానిలో భారము, అలసట, మందకొడితనము మానసికముగా, శారీరకముగా కల్గును. మొదటిదానిలో తేలికదనము, ప్రశాంతత అంతట వ్యాపించి మన కానందము కల్గును. దానిని మొదటలోనే మీరు గ్రహింపలేకపోవుట సాధ్యమేగాని, అట్టి మనుష్యునితో తరచు కలసియున్నచో నీ సందర్భములో కావలసిన సూచనలు మీకు తప్పక రాగలవు.

ఈ కాలములో నీ శాస్త్రములో పరిశోధనలు సామాన్యముగా నశ్రద్ధ చేయబడుచున్నవి. తెలిసికొని పరిష్కరించుకొనవలసిన విషయము లనేకములున్నవి. కాని సముద్రములో లోతుకు మునిగినపుడే రత్నము లేరుకొనగలరు.

ముగింపు

నా యనుభవమునకు, లేక ప్రకృతి పరిశీలనమునకు వీలైనంతవరకు సమగ్రముగ చర్చించితిని. అభ్యాసకులకు విజయము పొందుటకు గల రహస్యము తెలియజేయుటకై యింక కొన్ని వాక్యములు చెప్పుచున్నాను. ధ్యానమన్నది ఆధ్యాత్మికతకు పునాదివంటిది. నిజమైన గమ్యస్థానము ముందుంచుకొని ధ్యానముచేసిన, మీరు తప్పక గమ్యస్థానము చేరుదురు. గమ్యస్థానముదగ్గరకు చేర్చు అనేక మార్గములు తగినంతగ్రంథములందు వివిధములుగా చర్చింపబడియున్నవి. సరిగా నడిపింపబడినచో గమ్యస్థానము చేర్చుటకు సహాయపడు బాహ్యశక్తులుకూడ కలవు. ప్రాచ్య తత్వవేత్తలు ఆహారమునుగురించి ప్రత్యేకశ్రద్ధతీసికొనిరి. ఆహారము పరిశుభ్రముగ తగిన విధములో వండబడవలయును. అది ఆరోగ్యమునకు సంబంధించిన విషయము. కాని అది సాత్వికాహారమై నిరంతర భగవధ్యానముతో వండబడినయెడల దానిశక్తి ఆశ్చర్యకరమై, భగవధ్యానముతో తినినయెడల, అన్ని రకముల ఆధ్యాత్మిక రోగములు నయమై, మన యభివృద్ధికి నభ్యంతరకరములైన విషయములు తొలగింపబడును. ఇదివరలోనే మన గ్రంథములందు దీనినిగురించి సమగ్రముగా

వ్రాయబడియుండుటచే నేనిక్కడ చెప్పనవసరము లేదు. నిజ
ముగ ఆహారమున కత్యావసరమైన ఆరోగ్యాధ్యాత్మి కాధార
ములను పూర్తిగా నశ్రద్ధచేయుచు చపలచిత్తులై, ఒక
ప్రత్యేక తరగతికి చెందని అన్యుడమాయకుడై, పవిత్రుడై,
ఆధ్యాత్మికోన్నతి సాధించినవాడైనప్పటికి, ముట్టుకొన్నచో
ఆహారము మలినమగునని తలంచకూడదు. హిందువులు
సమగ్రముగా ననుభవించుటచే నీపాటికి, నేటి ఆహారపరిస్థితి
సాంఘికముగాగాని, ఆధ్యాత్మికముగాగాని లేదని గ్రహించి
యుండవలెను. నా భావములను బలపరచుచు ఆధ్యాత్మిక
విషయములలో ప్రమాణీకుడుగా గ్రహింపదగిన వివేకానంద
స్వామి చెప్పినమాటలను ఈ క్రింద నుదహరించుచున్నాను.
"అర్థరహితమై, అతిశయమైనపిచ్చి, మతమును పూర్తిగా
వంటయిళ్ళకు తరిమినట్లుగ మన కులాచారములనేకములను
బట్టి తెలియవచ్చును. ఆధ్యాత్మిక తాత్పర్యమున కట్టి మత
ములో సత్యమెంతమాత్రము నుండదు. కలితీలేని ఒకప్రత్యేక
మగు శుద్ధభౌతికమని దానిని చెప్పవచ్చును. అది జ్ఞానము
గాని, కర్మగాని, భక్తిగాని కాదు. అదియొక ప్రత్యేకమైనపిచ్చి.
దానికి తమ ఆత్మలను తగిలించినవారు తప్పక పిచ్చిఆస్పత్రికి
వెళ్ళవలసి వచ్చునేమోగాని బ్రహ్మలోకమునకు మాత్రము
కాదు." ప్రారంభకునకు కావలసిన మరియొక బాహ్యవిష
యము మనోవాక్కాయకర్మలలో నిగ్రహము నభ్యాసము
చేయుట. దానివలన నితరుల మనస్సునకు ఎట్టి బాధయు
కలుగరాదు. ఆ విధముగ చేయనిచో అతని హృదయము

తానే పాడుచేసికొన్న వాడగును. అతనికి దాని ప్రతిక్రియ కన్పించకుండగనే సంభవించును.

తరువాత నతడు అభ్యాసము చేయవలసిన విషయము ఎల్లపుడు ఉత్తమత్వమునే ఆలోచించుచు నుండుట. గమ్య స్థానము చేరలేమను భావమునకు ఏవిధముగను లొంగ కూడదు. ఈ సందర్భములో దృఢదీక్ష చాలనవసరము. నిరుత్సాహ భావమునకు త్రోవదీయు నాలోచన ఈ మార్గము నకు పెద్ద ఆటంకము. ఆధ్యాత్మికరంగములో నిరుత్సాహము నకు కారణము, సామాన్యముగ విజయము సాధించుట చాల కష్టము క్లిష్టమునని ప్రజలు తలంచుటయే యనిపించుచున్నది. మనము పొందవలసిన విషయము చాల సులభమై మన అందుబాటులో నున్నది. ఆ సులభ విషయమును పొందుటకు మన ముపయోగించెడు కఠిన పద్ధతులే దానిని నిజముగా కష్టము క్లిష్టముచేసినవి. ఈ క్రింది యుదాహరణము ఈ సమస్యను స్పష్టపరచును. ఒక సూది నేలమీద పడియున్నదను కొనుడు. దానిని పైకి నెత్తవలె ననుకొనుడు. మీ వ్రేళ్ళ సహాయమున దానినితీయుట చాలసులభము. అయినప్పటికిని ఒక క్రేన్ (బరువువస్తువుల నెత్తుట కుపయోగించు మహా యంత్రము) గాని అంతకంటె పెద్దయంత్రమును గాని ఆ సూదిని తీయుట కుపయోగించినచో నది చాలకష్టమై మీ ప్రయత్నములో మీరు విఫలులగుటయు సంభవించును. సరిగా నట్లే చాలసులభమైన భగవంతుని పొందుటలో మీరు క్లిష్టాతిక్లిష్టములైన పద్ధతుల ననుసరింపదలచినచో, విఫలు

లగుట సంభవించును. ఆధ్యాత్మికరంగములో ప్రజలు సూదిని మహాయంత్రముతో నెత్తుటకు ప్రయత్నించుచున్నారు. అది కేవలము అపోహ. దానిని తుడిచివేసికొన్నచో నిరుత్సాహము పూర్తిగా తొలగిపోవును.

మేము నొక్కిచెప్పుచున్న పద్ధతి సమర్ధుడైన గురుసహాయమున హృదయముపై ధ్యానించుటతో ప్రారంభమగును. ఆ గురువు పరిపూర్ణతపొంది "ప్రాణాహుతి" శక్తి కల్గినవాడై యుండును. అట్టి గురువు మన ఆధ్యాత్మికాభివృద్ధికి ఆటంకములను తొలగించును. అతనినుండివచ్చు నాధ్యాత్మికపు కెరటములు మన హృదయములోని కెడతెగక ప్రవహించి రోజురోజునకు మనలో ప్రశాంతతను పెంచును. మనము ధ్యానములో నిమగ్నులమై యున్నచో కోరిన ఆంతరంగికవిషయముతో సంబంధము కల్గియుందుము. ఇందలి శ్రద్ధ మన శక్తినిపెంచి మార్గమును మృదువుపరచును. మన హృదయమును గురుశక్తికి లక్ష్యముగా నేర్పరచుకొన్నచో, అంతర్గతముగా వైశాల్యము హెచ్చి, కాలము గడచినకొలది భగవత్సామ్రాజ్యమందంతట మనము వ్యాపించుచున్నట్లు తోచును. నేనీ విషయము కేంద్రస్థానమధ్యమందు తమ్ముతాము నిల్పుకొన్న వారిని గురించి చెప్పుచున్నాను. అట్టివాడు తన మనశ్శక్తితో చేయుపనిని మిగిలినవారు బాహుబలముతోడ చేయలేరు. భౌతికదృష్టికది నచ్చకపోవచ్చు. ఎందువల్లనన ప్రపంచము దానికై వాదించువారిముందు చిన్నదిగా నుండును. ప్రజలు ఈ దృష్టి నభివృద్ధి పరచుకొన

కుండుటచే దీనిని "కుక్క మొరుగు" వంటి విషయముగా భావింప వచ్చును. ఇతఃపూర్వము వర్ణింపబడిన వ్యక్తివంటివాడు ఎవరికిని మిత్రుడుగాని శత్రువుగాని కాడు. అతడు సమదృష్టి కల్గియుండును. దాని నెప్పుడును వీడడు. అతడొకవేళ నట్టి యసమానతను ఒక్కక్షణమైన చూపించినచో, వాతావరణము వ్యతిరేకించి దుఃఖభూయిష్ఠ ఫలితములు కల్గును. అట్లు కొంతకాలము సాగినచో ఛాయామాత్ర ప్రజా హృదయములు నశించును. ఆ స్థితిలో సంస్కారములన్నియు పోయి, లోకవ్యవహారములు వానియంతటవే జరుగును. కాని సంస్కారములట్లే మిగిలియున్నచో జీవితసమస్యా పరిష్కారము జరగనే జరుగదు.

మన ఆత్మ స్వతంత్ర యాత్రలో వివిధాకృతులు వర్ణములు గల వివిధ చక్రములు దాటవలయును. అవన్నియు హృదయస్థానములో గలవు. దానిపైస్థితి యితఃపూర్వానుభవముకంటె భిన్నముగా నుండును. "చక్రములు" గడచినవి. పురోగమించిన వెంటనే "ఆవరణలు" నశించును. కాని సమర్థుడైన గురుసహాయమున తరువాతి మార్గము సుగమమగును. దృఢనిశ్చయము, గమ్యస్థానముచేర నిరంతరావేదనయు విజయమును సాధించును.

శ్రీకృష్ణభగవానుడు యోగులకు తెలియునట్లుగా రాజయోగములో భక్తిని ప్రవేశపెట్టినాడు. ఎందువల్లనన,

జీవితమునకు స్థిరత్వము లేని సమయము దగ్గరపడినదని అతడు గ్రహించెను. సిద్ధాంతములకు నభ్యాసములకు చాల భేదము కలదు. రాత్రింబవళ్ళు ఒకే విషయమును చెప్పుచున్నచో మీకు క్షణికమైన మానసికాభిరుచి కలుగవచ్చునే తప్ప, దానివల్ల నెట్టి ప్రయోజనము లేదు. ఆధ్యాత్మికరంగము లోనికి భక్తిశ్రద్ధలతో రండు. మహాభిప్రాయములను పారద్రోలి అభ్యాసమునకు సిద్ధముకండు. పురాణములు పదేపదే చదివిన ఆధ్యాత్మికతాధికారము కల్గునన్న అపోహలో పడ వద్దని కోరుదును. ఆ విధముగ చేసి తత్త్వవేత్త కావచ్చును. పండితుడు కావచ్చును. కాని భక్తిశ్రద్ధలతో కూడిన సరియైన అభ్యాసము లేనిచో యోగిమాత్రము కాలేడు. గోధుమను అనేకపర్యాయములు తినినను, దాని రుచి యిట్టిదని మాటలతో చెప్పలేనట్లు అనుభవ విషయములను మాటలతో చెప్పుట చాలకష్టము.

పైన చెప్పినదాని నిజస్థితిని తెలిసికొనుటకు ప్రజలు సంసిద్ధులగు శుభోదయము వచ్చుగాక!

దశాదేశములు

ఆదేశము 1

సూర్యోదయాత్పూర్వమే మేల్కొనుము. పూజకై ప్రత్యేకింపబడిన స్థలములో బాహ్యాభ్యంతరముల శుచివై, ఒకే భంగిమలో కూర్చొని, నిత్యము నిర్ణీత సమయములో ముఖ్యముగా సూర్యోదయమునకుముందే పూజయొనరింపుము.

ఆదేశము 2

భక్తిప్రేమలతో నిండిన హృదయముతో, ఆధ్యాత్మికోన్నతికై ప్రార్థనతో పూజారంభము చేయుము.

ఆదేశము 3

భగవత్కైవల్యమే లక్ష్యముగా నుంచుకొనుము. దీనిని సాధించువరకు విశ్రమింపకుము.

ఆదేశము 4

ప్రకృతి సదృశముగ నిరాడంబరత, స్వచ్ఛత నలవఱచుకొనుము.

ఆదేశము 5

సత్యమునే పలుకుము. బాధలన్నింటిని భగవదాశీర్వాదములుగా భావించి అవి నీ మంచికొఱకే యని గ్రహించి కృతజ్ఞత కల్గియుండుము.

ఆ దే శ ము 6

ఎల్లవారిని నీ సోదరులుగా తెలిసికొనుము. అట్లే ప్రేమించుము.

ఆ దే శ ము 7

ఇతరులు చేసిన యుపకారములకు ప్రతీకారేచ్ఛ పూనకుము. వానిని భగవద్వరములుగా కృతజ్ఞతతో స్వీకరింపుము.

ఆ దే శ ము 8

ఋజువర్తనతో పవిత్రముగా సంపాదించిన దెంత మాత్రమైనను, నిరంతర భగవద్ధ్యానముతో సంతోషముగా భుజింపుము.

ఆ దే శ ము 9

ఇతరులలో పవిత్ర ప్రేమ భావముల నుదయింపజేయు రీతిగా నీ జీవిత విధానమును మలచుకొనుము.

ఆ దే శ ము 10

రాత్రి పరుండబోవునపుడు చేసిన తప్పులకు భగవంతుని సన్నిధీకరించుకొని పశ్చాత్తాపము నొందుము. విధేయతతో భగవంతుని క్షమాపణ వేడుము. అట్టి తప్పులు మరల చేయకుండుటకు నిశ్చయించుకొనుము.